నేటి దినపత్రిక
# సూర్య
బుధవారం 3 జనవరి 2024 పేజీలు 12
ప్రకాశం బాపట్ల

# వైకాపా జాబితా రెడీ!!




- బీసీ కోటాలో కనిగిరి అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే బుర్రా
- మార్కాపురంలో జంకె వైపు మొగ్గు
- గిద్దలూరు నుంచి బాలినేని పోటీ
- యర్రగొండపాలెంకు తాటిపర్తి చంద్రశేఖర్ ఖరారు
- ఇప్పటికే గ్రీన్‌సిగ్నల్‌తో కొండపి, సంతనూతలపాడులో మంత్రులు సురేష్, నాగార్జున, దర్శి బూచేపల్లి
- మూడు స్థానాల్లో రెడ్డి సామాజిక వర్గం, ఒకొక్క స్థానంలో వైశ్య, బీసీ, మూడు ఎస్సీ రిజర్వుడు
- సామాజిక వర్గాల వారీగా అభ్యర్థులను ఖరారు చేసిన వైకాపా అధిష్టానం

సూర్యప్రతినిధి, ఒంగోలు

ప్రకాశం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల జాబితా సిద్ధమయ్యింది. గత కొన్ని రోజులుగా వైకాపా అధిష్టానం అభ్యర్థుల ఎంపికపై కసరత్తు ప్రారంభించిన తరుణంలో రాజకీయంగా పెను మార్పులు చోటు చేసుకున్నాయి. సామాజికవర్గం, సిట్టింగ్‌ల వ్యతిరేకత వంటి పలు అంశాలను పరిగణలోకి తీసుకొని భారీగానే మార్పులను చేసి కొత్త జాబితాను సిద్ధం చేసింది. ప్రకాశం జిల్లాలోని 8 నియోజక వర్గాలకు అభ్యర్థులను ఖరారు చేసే పనిని వైకాపా అధిష్టానం పూర్తి చేసింది. ఇప్పటికే కొండపి, సంతనూతలపాడు నియోజక వర్గాలలో ఇన్‌చార్జ్‌లను మార్చి మంత్రులుగా ఉన్న ఆదిమూలపు సురేష్, మేరుగ నాగార్జునకు బాధ్యతలను అప్పజెప్పింది. అనంతరం దర్శి నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే మద్దిశెట్టిని దూరంపెట్టి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు తాను పోటీ చేయనని ప్రకటించడంతో అక్కడ ఎవరిని బరిలో దించాలనే అంశంపై సుదీర్ఘ చర్చ జరిగింది. ఇదే సమయంలో మార్కాపురంలో రెండు వర్గాలు, కనిగిరిలో స్థానిక నాయకులు మధ్య తీవ్రస్థాయిలో విభేదాలు ఉండటంతో జాబితా తయారికి కొంత బ్రేక్ ఇచ్చిన మంగళవారం దాదాపుగా అన్ని స్థానాలను భర్తీచేయడం జరిగింది. మార్కాపురం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి, జంకె వెంకటరెడ్డి పోటీ పడగా జంకె వైపు వైకాపా అధిష్టానం మొగ్గు చూపింది. కనిగిరి నియోజక వర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌రావుపై సొంత పార్టీలో విభేదాలు,

మిగతా 3లో



## ఒంగోలు నుంచి మాజీ మంత్రి శిద్దా కుటుంబాన్ని పోటీలోకి దించనున్న వైకాపా



# బహిరంగ సభకు రా.. కదలిరా...

పామూరు, మేజర్‌న్యూస్: ఈనెల 5న టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా పర్యటన నిమిత్తం చేస్తున్న ఎన్నికల శంఖారావం బహిరంగ సభకు లక్షలాది మంది తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర, జిల్లా నేతలు పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో కలిసి కనిగిరిలో మంగళవారం సాయంత్రం బహిరంగ సభ ప్రదేశ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర, జిల్లా అగ్ర నేతలు మాట్లాడుతూ కనిగిరిలో ప్రధాన సమస్యలపై మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేస్తున్న ప్రధాన ఐదు ఆరోపణలైన వెలుగొండ ప్రాజెక్ట్, ఇంటింటికి

మిగతా 3లో

- విజయవంతం చేసి బహిరంగ సభ మైలురాయిగా మిగలాలి
- మహిళలు ఇంటింటికి వెళ్లి తిలకం పెట్టి ఆహ్వానించడం శుభపరిణామం
- ఉగ్ర ప్రతిపాదించిన ఐదు అంశాలు బాబు దృష్టికి తీసుకెళ్తాం
- 5న జరుగే ఎన్నికల శంఖారావం బహిరంగ సభను విజయవంతం చేయండి
- బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన టిడిపి రాష్ట్ర, జిల్లా నేతలు



# దర్శిలో ఉమ్మడి అభ్యర్థి గెలుపు ఖాయం: ప్రత్తిపాటి

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గంలో టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి విజయం ఖాయమని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. నియోజకవర్గం టిడిపి విస్తృతస్థాయి సమావేశం మంగళవారం జరిగింది. పాల్గొనేందుకు వస్తూ అద్దంకి రోడ్డు లో జనసేన నాయకులు గరికపాటి వెంకట్ ఏర్పాటు చేస్తున్న ఎడ్ల బల ప్రదర్శన కోర్ట్ వద్ద ఆగారు. మాజీ మంత్రి పుల్లారావు ను జనసేన నాయకులు వెంకట్ కలిశారు. ఈ నెల 6వ నుంచి 9వరకు జాతీయ స్థాయిలో ఎడ్ల బల ప్రదర్శనను ఏర్పాటు చేశామని, నాలుగు కేటగిరిల్లో పందేలు ఏర్పాటు చేశామని, సీనియర్ సైజ్ పోటీలో ప్రథమ బహుమతిగా ట్రాక్టర్, రెండో విభాగంలో మొదటి బహుమతి రాయల్ ఎంఫిల్డ్ బుల్లెట్ ను బహుమతిగా ఇవ్వనున్నట్లు మాజీ మంత్రికి తెలిపారు. పోటీలో పాల్గొన్న ప్రతి ఎడ్ల జతకు బహుమతి



అందిస్తున్నామని తెలిపారు. జగన్‌ను, ఆయన ప్రభుత్వాన్ని ప్రజలు బంగాళాఖాతంలో కలపటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. టిడిపి, జనసేన ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని, వైసిపి నాయకుల్లో ఇప్పటికే అభద్రతాభావం నెలకొందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గోరంట్ల రవికుమార్, జనసేన నాయకులు పాల్గొన్నారు.

మనోహర స్థలములలో నాకు పాలు ప్రాప్తించెను. శ్రేష్ఠమైన స్వాస్థ్యము నాకు కలిగెను. కీర్తనలు 16:6

ఆదరణ స్తుతికూడిక



ప్రేమ ఆప్యాయత అనురాగాలను మాకు పంచి మా హృదయాంతరాలలో నిండివున్న మా తండ్రి గారైన

శ్రీపతి నారాయణ గారు

మీరు భౌతికంగా మా ముందు లేకున్ననూ మీ దివ్య రూపం జ్ఞాపకాలు ఎల్లప్పుడు మా మనస్సులలో మెదులుతూనే ఉంటాయి, మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నాము.

ఇట్లు
శ్రీపతి వెంకట క్రిష్ణ ప్రసాద్ (క్రిష్ణ)
మరియు కుటుంబసభ్యులు

శ్రీపతి నారాయణ గారు
జననం : 15-06-1953
మరణం : 24-12-2023

తేది : 03-01-2024 బుధవారం ఉ॥ 10-00 లకు
ఒంగోలు, అన్నవరప్పాడు 4వ లైనులోని మా స్వగృహము నందు

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆహ్వానం



బాపట, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ - వై.యస్.ఆర్.క్రాంతి పథం బాపట్ల జిల్లా, బాపట్ల వారి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ నందు స్పందన మీటింగ్ హాల్లో వై.ఎస్.ఆర్ పెన్షన్ కానుక 8 కేటగిరిలకు చెందిన వృద్ధాప్య, వితంతు, చేనేత గీత కార్మికులు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు మరియు చర్మకారుల పెన్షన్ల లబ్ధిదారుల కు రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ నగదు పెంపుదల రూ?2750/- నుండి రూ? 3000/- లకు మరియు నూతనముగా మంజూరు అయిన పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ సంధర్భముగా తేది : జనవరి 03, 2024,ఉదయం 09-30 ని?లకు జిల్లా స్థాయిలో జరుగుతున్నట్లు తెలిపారు.

## అయోధ్య అక్షింతలు ఇంటింటికి పంపిణీ కార్యక్రమం



బాపట్లటౌన్, మేజర్‌న్యూస్: విశ్వ హిందూ పరిషత్ కమిటీ ఆధ్వర్యంలో బాపట్ల పట్టణం 1,2,3 వార్డుల్లో అయోధ్య అక్షింతలు, రామాలయం ఫోటోలు,కరపత్రాలు ఇంటింటికీ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీపేరాల శేషగిరిరావు,భైరాపట్నం సింగారావు, చీమలదిన్నె శివన్నారాయణ,బండ్రెడ్డి రజని ,లక్ష్మీ సామ్రాజ్యం, గృహలక్ష్మి,రోజారాణి,ఉప్పాల నాగరాజు,గ్రంధి నాగేంద్ర రావు,సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల విన్నపాన్ని నెరవేర్చిన ఎమ్మెల్యే అనగాని



రేపల్లె, మేజర్‌న్యూస్:అంగన్వాడీ సెంటర్లో జరిగే మీటింగ్ లలో కూర్చొటానికి కుర్చీలు అందజేసినట్లు ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. ఇటీవల అంగన్వాడీలు చేస్తున్న దీక్షకు మద్దత్తు తెలిపేందుకు శిభారాన్ని సందర్శించిన టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ దృష్టికి అంగన్వా డీలు మీటింగ్ జరుగుతున్నప్పుడు కూర్చోవడానికి కుర్చీలు కూడా లేవని తెలిపారు. సెంటర్ కు 192 కుర్చీలు ఇవ్వమని అంగన్వాడీ లు కోరారని తెలిపారు. వెంటనే స్పందించిన అనగాని మంగళవారం కుర్చీలను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు జి.పి.రామా రావు, జి.వి.నాగేశ్వరరావు, వడ్డీ లక్ష్మోజీ,సూరగాని సోములు,వాకావెంకటేశ్రరావు, యరగళ్ళ ధర్మతేజ పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు ప్రదానం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: నూతన సంవత్సర సందర్భంగా వెలిగండ్ల బాప్టిస్ట్ చర్చిలో బైబిల్ రీడింగ్, పాటల పోటీలు, ఆటలు పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజేతలకి వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు బహుమ తులు అందచేశారు.

# గాదె ఇంట ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: వైస్సార్సీపీ సీనియర్ నాయకులు మాజీ మంత్రివర్యులు, పెద్దాయన గాదె వెంకటరెడ్డి బాపట్ల నివాసంలో నూతన సంవత్సర వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గాదె వెంకటరెడ్డి మరియు వైఎస్సార్సీపి బాపట్ల నియోజకవర్గం నాయకులు గాదె మధుసూదన రెడ్డి తో అభిమానుల కోలా హలం మధ్యన కేక్ కట్ చేయడం జరిగింది.. అనంతరం అభిమానులు ఏర్పాటు చేయబడిన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గాదె వెంకటరెడ్డి మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ మరియు పార్లమెంటు ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైయస్ జగన్ చరిష్మా చూసి నూటికి 90 శాతం ఓట్లు వైయస్సార్సీపి కి ఓటు వేస్తారని అలాగే మిగిలిన 10% స్థానిక అభ్యర్థులు బట్టి ఓటు వేయడం జరుగుతుందని గాదె అభిప్రాయపడ్డారు.2024 లో జరగబోయే అసెంబ్లీ మరియు పార్లమెం టు ఎన్నికల్లో జగన్ నాయకత్వంలో తిరిగి ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరుగుతుందని జోష్యం చెప్పారు. ఈ నూతన సంవత్సర వేడుకల్లో వైస్సార్సీపీ బాపట్ల నియోజకవర్గం నాయకులు అల్లం గోపీకృష్ణ, జిట్టా శ్రీనివాసరావు, బొడ్డు సుబ్బారెడ్డి, కర్లపాలెం ఎంపీపీ యారం వనజ, ఇషాక్, మహిళా నాయకురాలు జీ. గిరిజా రాణి, కల్లు చెన్నయ్య, నక్కల రాంబాబు, బొడ్డు అంకిరెడ్డి, వల్లభరెడ్డి దర్మేంద రెడ్డి, అక్కిరెడ్డి, మాజీ ఎంపీపీ దాసరి యోహాను, గురుస్వామి కటికం సుబ్బారావు, ములుగు అంకిరెడ్డి, నల్లమోతు హనుమంతరావు, కారుమంచి శివాజీ, సుబ్బారామయ్య, పెరికల రూత్ జయశీల బాబు, కుంచాల వీర రాఘవ రెడ్డి, దోమా నాగేశ్వర రెడ్డి, ప్రసాద రెడ్డి, ముసలారెడ్డి, వారి వెంకటేశ్వరమ్మ బన్నారావూరి శ్రీనివాసరావు, పఠాన్ రాజేష్, అలపర్తి శ్రీనివాసరావు, గోవతోటి విజయ్, కరి అంకమ్మ, దోనేపూడి ప్రసన్న కుమార్, మాజీ కౌన్సిలర్ చింతా కిషోర్, మారుబోయిన శ్రీనివాసరెడ్డి, బాపట్ల నియోజకవర్గం లోని గాదె అభిమానులు, గాదె యువత తదితరులు పాల్గొన్నారు. బాపట్ల నియోజకవర్గం లోని అన్నీ గ్రామాల నుండి అధిక సంఖ్యలో రెడ్లు, ఎస్సీ, ఎస్టి అభిమానులు, అన్నీ వర్గాల ప్రజలు వచ్చి గాదె వెంకటరెడ్డి, గాదె మధుసూదన రెడ్డి కీ నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేశారు.

# ఘనంగా జనసేన రాసంశెట్టి జన్మదిన వేడుకలు



రేపల్లె, మేజర్‌న్యూస్: జనసేనపార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ జన్మదిన వేడుకలు సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో టీడీపీ జనసేన నాయకులు, కార్యకర్తలు అభిమానులు మహేష్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ సోదరులు అనగాని శివ ప్రసాద్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పంతాని మురళిధర రావు మహేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల మత ప్రాంతీయ వివక్షత లేని రాజకీయాల కోసం, అవినీతిపై అలుపెరగని పోరాటంమే లక్ష్యంగా జనసేనపార్టీని పవన్ కళ్యాణ్ స్థాపించారని అన్నారు. 2014 నుండి జనసేనపార్టీలో క్రియాశీలక కార్యకర్తగా వ్యవహరించిన మహేష్ పట్టణ అధ్యక్షులుగా ఎంపికై తనదైన శైలిలో చురుకైన నాయకునిగా గుర్తింపు పొందారని కొనియాడారు. జనసేనపార్టీ సిద్ధాంతాలను అన్ని సామాజిక వర్గలోనికి తీసుకువెళ్లి పార్టీని భలోపేతం చేశారని తెలిపారు. రాష్టంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో అవినీతి, అరాచక ప్రభుత్వానికి చమరగీతం పాడాలనే లక్ష్యంతో పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపు మేరకు ప్రజాసమస్యలపై జనసేన టీడీపీ ఉమ్మడి కార్యాచరణతో రాష్ట్ర భవిష్యత్తు కోసం సమిష్టిగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాసంశెట్టి మహేష్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో జనసేన టీడీపీ ఉమ్మడి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇరు పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# దున్నపోతుకి వినతి పత్రం ఇచ్చిన అంగన్వాడీలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: అంగన్వాడీలు నిరవధిక సమ్మె 22 రోజులనుండి చేస్తున్న పట్టించుకోకపోవడం సిగ్గుచేటనిపేర్కొన్నారు. బాపట్ల ఐసిడిఎస్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు నిరసన చేపట్టారు. నిరసనలో భాగంగా అంగన్వాడీలు ర్యాలీగా బయలుదేరి ఉప్పరపాలెం రైల్వే గేటు అవతల జమీందారుపేటలో దున్నపోతుకి తమ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి బాపట్ల సమితి నాయకురాలు సీతామాలక్ష్మి మాట్లాడుతూ ఐదో తారీకు విధులకు హాజరు అవ్వకపోతే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఎటువంటి చర్యలు తీసుకున్న దానికి మేము సిద్ధంగా ఉన్నామని మా న్యాయమైన కోరికలు తీర్చే అంతవరకు ఎక్కడ దాకా అయినా వెళ్తామని అన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లకు వేతనాలు పెంచడంతోపాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, అంగన్వాడీలపై ద్వందవైఖరి విడనాడి,కనీస వేతనాలు అందజేయాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సమయంలో అంగన్వాడీలకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తానే మీకు జీతాలు పెంచుతానని, హామీ ఇచ్చి ముఖ్యమ oత్రి పదవి చేపట్టినప్పటి నుండి ఇప్పటివరకు జీతాలు పెంచకపో వడంతో, అంగన్వాడీ కార్యకర్తలు సమస్యల కోసం సమ్మె నిర్వహిస్తుంటే, ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడాలేదని అన్నారు.

## నేడు స్వర్గీయ నందమూరి తారక రామారావు నూతన విగ్రహా విష్కరణ

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఆంధ్రుల ఆరాధ్య దైవం,నటవిఖ్యాత నటసార్వభౌముడు,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,నేషనల్ ఫ్రంట్ చైర్మన్, పద్మశ్రీ నందమూరి తారక రామారావు విగ్ర హావిష్కరణ,గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం జరగనున్నదని, మండలంలోని పెదపులివర్రు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని పెదపులివర్రు గ్రామంలో బుధవారం ఉదయం 10 గంటలకు ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమానికివిశిష్ట అతిధులుగా పర్చూరు ఎమ్మెల్యే,బాపట్ల పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుఏలూరి.సాంబశివరావు,మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్,రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్,మాజీ మంత్రి,తెలుగుదేశం పార్టీ ప్యోలీట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు,రేపల్లె మాజీ ఎమ్మెల్యేముమ్మనేని వెంకట సుబ్బయ్య, జనసేన పార్టీ వేమూరు నియోజకవర్గ సమన్వయ కర్త ఊసా రాజేష్,తదితరులు విచ్చేయ నున్నట్లు వారు తెలిపారు.కావున వేమూరు నియోజకవర్గ పరిధిలోని తెలుగుదేశం,జనసేన పార్టీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం ను జయప్రదంచేయాలని వారు కోరారు.

# ఆర్థిక, అధికార బలంతో దళితులపై దాడి, బెదిరింపు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: దళితులను కులం పేరుతో దూషించి దాడి చేయబోయిన రోడ్డు కాంట్రాక్టర్ కొట్ర కొండలపై చర్యలు తీసుకోవాలని బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన దళిత సంఘాలు. బాపట్ల పట్టణం జమ్ములపాలెం ఫ్లైఓవర్ జమ్ములపాలెం వైపు రాజీవ్ గాంధీ కాలనీ నివాసులు ఎస్సీ మాదిగలు గత 70 సంవత్సరాల నుండి అక్కడే జీవనం గడుపుతున్నారు ఆనాటి ప్రభుత్వం నివేశ స్థలాల కొరకు భూములు కేటాయించి అక్కడున్న దళితులకు ఇవ్వడం జరిగింది. మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి బాపట్ల ఎమ్మెల్యే ఉన్నప్పుడు ఫ్లైఓవర్ నిర్మాణానికి ఎస్సీలు కొంత భూమిని త్యాగం చేశారు.అ తరువాత ఈ మధ్యకాలంలో బాపట్ల మున్సిపల్ కమిషనర్ జమ్ములపాలెం ఫ్లైఓవర్ పక్కన రోడ్డు విస్తరణ నిమిత్తం కొంత భూమిని అడుగగా మరల దళితులు జనం అవసరాల కొరకు 40 అడుగుల రోడ్డు కొరకు ఇచ్చారు దీన్ని ఆసరా చేసుకుని ఆ పక్కనే ఒక స్థలాన్ని కొనుగోలు చేసిన కొట్రా ఏడుకొండలు ఆయన స్థలానికి రోడ్డు కొరకు అక్రమంగా దళితుల భూములను దౌర్జన్యంగా 12 అడుగుల రోడ్డు వేసుకున్నాడు అదేమని దళితులు అడిగితే కులం పేరుతో దూషించి చంపుతానని బెదిరించాడు గత 20 సంవత్సరాలు నుండి ఎస్సీ మాది కులానికి చెందిన తగరపు సువర్ణ టీ కొట్టు పెట్టుకొని జీవనం గడుపుతుంది ఆమె క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ నేను ఈ టీ అమ్ముకుని జీవనం గడుపుతున్నాను అని చెప్పినప్పటికీ కొట్టరా ఏడుకొండలు తన ధనబలంతో అధికార మధంతో సువర్ణ ను, కుమారుడిని కులం పేరుతో దూషించి మీకు దిక్కున కాడ చెప్పుకోమని దౌర్జన్యం చేయడంతో అంతరానితనం నిర్మూలన పోరాట సమితి మాల మహానాడు గిరిజన హక్కుల సంఘ ప్రతినిధి, మహిళా సంఘాలు కలిసి బాపట్ల పట్టణ సిఐకి వినతిపత్రం అందించడం జరిగింది.తక్షణమే కొట్ర ఏడు కొండలపై చర్యలు తీసుకొని బాధితులకు రక్షణ కల్పించాలని కోరడం జరిగింది. సిఐ కి వినతి పత్రం ఇచ్చిన వారిలో ఏ ఎన్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చారువాక మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి శీలం రోజున్ బాబు, గిరిజన హక్కుల రాష్ట్ర నాయకులు కొండారెడ్డి. వెంకటేశు, దళిత మహిళా నాయకురాలు దాసరి లక్ష్మి,మాల మహానాడు యూత్ నాయకులు మంచాల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో అక్రమ లేఅవుట్లపై కఠిన చర్యలు తీసుకోండి

### – వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశం





ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలోని అక్రమ లేఅవుట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లాకలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ప్రకాశం భవనం నుంచి సంక్షేమ, అభివృద్ధి అంశాలపై మండల స్థాయి అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా నిర్మించే భవనాల అనుమతులను మ్యానువల్గా ఇవ్వరాదని, సదరు అనుమతు లకు ఆన్ లైన్లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా వేసిన లేఅవుట్లను వెంటనే తొలగించాలని ఆయన చెప్పారు. కాగా ఈ దిశగా లేఅవుట్ యజమానులకు నోటీసులు జారీ చేశామని ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అధికారులు కలెక్టర్కు తెలిపారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి ఎస్.సి, ఎస్.టి కుటుంబాలకు 100 రోజుల పనిదినాలను కచ్చితంగా కల్పించాలన్నారు.

ఉపాధి పనులలో హౌసింగ్ లబ్ధిదారులకు 90 రోజుల పని దినాలను కచ్చితంగా ఇవ్వాలని కలెక్టర్ఆదేశించారు. ఈపనులకు సంబంధించి కూలీలను సమీకరించాలని ఆయన చెప్పారు. ఉపాధి పనులకు సంబంధించి ఆడిట్ లో గుర్తించిన నగదును వెంటనే రికవరీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. జగనన్న హౌసింగ్ కాలనీలలో ఇంకుడు గుంతల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన చెప్పారు. సచివాలయ సిబ్బంది ఉదయం, సాయంత్రం బయోమెట్రిక్ హాజరును తప్పనిసరిగా వేయాలన్నారు. సర్వీసులకు సంబంధించిన నగదును ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి జమ చేయాలని ఆయన స్పష్టం చేశారు. గ్రామ, వార్డు సచివాలయాలలో ప్రజలకు అందించే సేవలు నిర్దిష్ట వ్యవధిలోగా పూర్తి చేయాలని కలెక్టర్ చెప్పారు. జలజీవన్ మిషన్కు సంబంధించి మంజూరైన పనులను వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జగనన్న ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన చెప్పారు. క్షేత్రస్థాయి సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ఈ నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న ప్రభుత్వ ప్రాధాన్య భవనాలను వెంటనే పూర్తి చేసి సంబంధిత శాఖలకు అప్పగించాలన్నారు.

ఈ సమావేశంలో సి.పి.ఓ. వెంకటేశ్వర్లు, హౌసింగ్ పి.డి. పేరయ్య, ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్.ఈ. మర్దన్ అలీ, పంచాయతీరాజ్ ఎస్.ఈ. కొండయ్య, మెప్మా పి.డి. రవికుమార్, డి.ఆర్.డి.ఏ. పి.డి. వసుంధర, జి.ఎస్.డబ్ల్యు.ఎస్. నోడల్ ఆఫీసర్ ఉషారాణి, బి.సి. సంక్షేమ అధికారి అంజల, డి.ఈ.ఓ. సుబ్బారావు, మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ చంద్ర శేఖర్ రెడ్డి, డ్వామా పి.డి. శీనా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కళ్లు తెరవండి....

### – ఉరి వేసుకుంటూ సమగ్ర శిక్ష ఉద్యోగులు వినూత్న నిరసన

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సమగ్ర శిక్ష నిరవధిక సమ్మె 14వ రోజు జేఏసీ ఉపాధ్యక్షులు అయినటువంటి డి నాగేంద్రుడు ఆధ్వర్యంలో జరిగింది. జిల్లాలో సమగ్ర శిక్ష కుటుంబ సభ్యులు ఉరివేసుకొని ఉరితాళ్ళతో నిరసన తెలియజేయడం జరిగింది. జగనన్న మిమ్మల్ని నమ్మినందుకు మా ఉరి తాళ్లు చూడన్నా అనే నినాదంతో దీక్షా శిబిరం మారు మోగింది. మద్దతుగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె బాబు మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో ఉద్యోగాలు అనేవి లేకుండా పోయినయి మేము కూడా మీకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ మీ న్యాయమైన డిమాండ్ల నెరవేరే వరకు కూడా మీకు అండగా ఉంటామని తెలియజేశారు. అలాగే సిఐటియు కొండ రెడ్డి గారు మాట్లాడుతూ మీ న్యాయమైన కోరికలన్నీ వెంటనే పరిష్కరించాలని తెలియజేశారు.



## వైకాపా జాబితా రెడీ!!

మొదటి పేజీ తరువాయి అసంతృప్తులు వ్యక్తమైన బీసీ సామాజిక వర్గం ప్రాతిపదికన రాబోయే ఎన్నికల్లో మరోసారి బుర్రాకు అవకాశం ఇచ్చేలా నిర్ణయించారు. యర్రగొండపాలెం నియోజకవర్గం నుంచి ముగ్గురు పోటీపడగా సింగరాయకొండకు చెందిన వ్యాపారవేత్త తాటిపర్తి చంద్రశేఖర్‌ను ఖరారు చేశారు. మిగిలిన ఒంగోలు, గిద్దలూరు స్థానాల నుంచి ఎవరు పోటీ చేయాలనే దానిపై సంగ్దిగ్ధత నెలకొన్న తరుణంలో ఎమ్మెల్యే అన్నా రాంబాబుకు స్థానిక నేతలకు సామాజికవర్గం పరంగా విభేదాలు ఉత్పన్నమవడంతో మరలా ఎమ్మెల్యే సామాజికవర్గానికి చెందిన కొత్త వ్యక్తిని పోటీ చేయించాలని తొలుత భావించారు. అయితే సామాజికవర్గాల వివాదం తీవ్రస్థాయిలో ఉందని గ్రహించిన అధిష్టానం వైశ్య సామాజికవర్గం వారిని కాకుండా రెడ్డి సామాజిక వర్గాన్ని పోటీ చేయిస్తే మేలు అని భావించి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డిని గిద్దలూరు నుంచి బరిలో నిలపనున్నారు. జిల్లా కేంద్రమైన ఒంగోలు నుంచి ఎవరిని పోటీ చేయించాలనే విషయంలో పలువురి పేర్లు పరిశీలించిన అక్కడ తటస్థ ఓటర్లు అధికంగా ఉండటంతోపాటు ముస్లిం, కాపు, వైశ్య సామాజికవర్గాలు కీలకంగా ఉన్నాయి. దీంతో కొత్తవారిని పోటీ చేయిస్తేనే మేలు అనే భావనకు వచ్చిన వైకాపా అధిష్టానం మాజీ మంత్రి శిద్దా రాఘవరావు కుటుంబంనుంచి ఒకరిని ఒంగోలు నియోజకవర్గం నుంచి పోటీ చేయించేందుకు రంగం సిద్ధం చేసింది. గత నెలరోజుల నుంచి జరుగుతున్న రాజకీయ చర్చలకు తెర దించి ప్రకాశం జిల్లాలోని అన్ని స్థానాలకు అభ్యర్థులను వైకాపా ఖరారు చేసింది.

## బహిరంగ సభకు రా.. కదలిరా...

మొదటి పేజీ తరువాయి కుళాయి, ట్రిపుల్ ఐటీ, రైల్వే లైన్, నిమ్స్ నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి ఆయన చేత ప్రజలకు సముచిత రీతిలో సమాధానం లభించేలా చూస్తామన్నారు. ఏదేమైనప్పటికీ 5న జరిగే బహిరంగ సభలో ఉగ్ర మాటే బాబు మాటగా ఉండి బహిరంగ సభలో ప్రతిధ్వనిస్తామన్నారు. మార్కాపురాన్ని జిల్లాగా కేటాయించాలని కూడా బాబు దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఒంగోలు పార్లమెంటు పరిధిలోని ఎన్నికల శంఖారావం రాష్ట్రస్థాయిలో మొదటిగా పార్లమెంట్ పరిధిలోని కనిగిరిలో ప్రారంభించడం పట్ల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఇప్పటికే మహిళలు ఇంటింటికి వెళ్లి మహిళలకు తిలకం పెట్టి చంద్రబాబు బహిరంగ సభ కార్యక్రమానికి రావాలంటూ సూచించడం శుభ పరిణామం అన్నారు. నియోజకవర్గాల మండలాల అధ్యక్షులు ప్రత్యేక దృష్టి సారించి వేలాది మంది చంద్రబాబు పర్యటన కార్యక్రమానికి వచ్చేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు నూకసాని బాలాజీ, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కొండెపి ఎమ్మెల్యే డోలా వీరాంజనేయ స్వామి, అశం విద్యాసంస్థల అధినేత గోరంట్ల రవికుమార్, పాపారావు, అశోక్ రెడ్డి, గుడూరు ఎరిక్షన్ బాబు, దామచర్ల సత్య, ఇంటూరి నాగేశ్వరరావు, యారవ శ్రీనివాసులు, నియోజకవర్గ పరిధిలోని టిడిపి మండలాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 5న కామ్రేడ్ బత్తుల మోహన్‌రావు స్మారక సభ

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈ నెల 5వ తేదీన శుక్రవారం ఒంగోలు ప్రెస్ క్లబ్‌లో కామ్రేడ్ భత్తుల మోహన్‌రావు స్మారక సభ నిర్వహిస్తున్నామని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 5 జరిగే మోహన్ రావు స్మారక సభకు విప్లవ పార్టీలు, కమ్యూనిస్టు పార్టీలు, మరియు దళిత సంఘాలు, హక్కుల సంఘాలు హాజరు కావలసిందిగా దళిత నేత నీలం నాగేంద్రరావు విజ్ఞప్తి చేశారు.

## పేద, దళిత, గిరిజన, బలహీన, వర్గాల వ్యతిరేకి బిజెపి

### – ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ సిరివెళ్ల ప్రసాద్




ఒంగోలు, మేజర్‌న్యూస్: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేద, దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు వ్యతిరేకమైన విధానాలను అవలంబిస్తుందని ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ సిరివెళ్ల ప్రసాద్ ధ్వజమెత్తారు. స్థానిక అంబేద్కర్ భవన్లో మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రైస్తవ,దళిత, గిరిజన, మైనార్టీ, బిసి వర్గాల నాయకులతో సమాలోచన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రజల మధ్యన విద్వేషాలు రగిలిస్తోందన్నారు. ఈకార్యక్రమానికి ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు నివాళు లర్పించారు. కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి జెడి శీలం, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు సాకే శేఖర్, పిసిసి సమన్వయ కమిటీ సభ్యులు కొరివి వినయ్ కుమార్, సూర్య నాయక్, కాంతియా కుమారి, పి. శాంత కుమారి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్, కాంగ్రెస్ పార్టీ ఒంగోలు నగర అధ్యక్షురాలు దాసరి నాగలక్ష్మి, దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## రిలయన్స్ పశు వైద్య శిబిరాలకు విశేష స్పందన

ఒంగోలు, మేజర్‌న్యూస్ : గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న రిలయన్స్ ఫౌండేషన్ ఉచిత పశు వైద్య శిబిరాలకు విశేష స్పందన లభిస్తోంది. ఎంతో మంది ఉచిత సేవలు పొంది పాడి రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కారంచేడు మండలం, ఆదిపూడి గ్రామ వాసి సుబ్బారావు తన అనుభవాన్ని వ్యక్త పంచుకున్నారు. వాసిని. నాకు మొత్తం నాలుగు పశువులు వున్నాయి. మా గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్ ఉచిత పశు వైద్య శిబిరం 12-8-2023న నిర్వహించారు. వైద్య శిబిరంలో నేను మా గేదెను తీసుకొని వెళ్ళికి భాగ్యరాజు డాక్టర్ చూపించాను. ఒకటిన్నర సంవత్సరాలు నుండి, గేదె ముద్ద చర్మం ఒళ్లంతా దద్దుర్లు దద్దుర్లుగా వచ్చి మొద్దు బారి పోతుందని చెప్పాను. గేదె ముద్ద చర్మ వ్యాధి లేదా లంపి స్కిన్ డీసీజ్ వ్యాపించింది అని చెప్పడం జరిగింది. ఈ వ్యాధి నివారణకు 20 శాతం ఈథర్, 2 శాతం ఫార్మలిన్, 1 శాతం ఫినైల్ ను ప్రతి 15 నిమిషాలకు ఒకసారి రయటం ద్వారా నియంత్రించవచ్చు. వైద్యుల సూచన మేరకు యాంటీ బయోటిక్స్ వాడాలి, రోగ నిరోధక శక్తిని పెంచడానికి ఇమ్యూనో బూస్టర్లను వాడాలి, అదే విధంగా కొమ్ము కెనగలు పెట్టమన్నారు. మినరల్ మిక్స్ 2 ప్యాకెట్స్ ఇచ్చారు. ఒక వారం తర్వాత మా గేదె తిరిగి ధాణ పెట్టినప్పుడు మంచిగా తింటుంది, పశువు బాగా బలంగా తైయారు అయ్యిందని ఆనందం వ్యక్తం చేశారు. నేడు మంచి ధర పలుకుతోంది. మా గేదె ఇని మంచి ఆడ దూడ పెట్టింది. మాకు సమృద్ధిగా రిలయన్స్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరంలో పాల్గనటం వల్ల రూ 9000 లాభం వచ్చిందని, రిలయన్స్ ఫౌండేషన్ వారికి పాడి రైతు ధన్యవాదాలు తెలియజేశారు.

## అవ్వ, తాతల పెన్షన్ తొలగించిన ఘనత జగన్ ప్రభుత్వానిదే

### – షేక్ రసూల్ మహమ్మద్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి 2019 సంవత్సరంలో ముఖ్యమంత్రి అయిన తర్వాత వృద్ధులు, వితంతువులు, చర్మకారులు, కల్లుగీత కార్మికులు, ఒంటరి మహిళలకు విడతల వారీగా 1000 రూపాయలు పెన్షన్ పెంచడానికి 5 సంవత్సరాల కాలపరిమితి పట్టిందని షేక్ రసూల్ ఆరోపించారు. 2014 సంవత్సరంలో నూతనంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యే సమయానికి వృద్ధులు, వితంతువులకు 200 రూపాయలు ఉన్న పెన్షన్ ఏకకాలంలో 2000 వేల రూపాయలు, వికలాంగులకు 3000 రూపాయలు పెంచడమే కాకుండా నూతనంగా డప్పు కళాకారులు, చర్మకారులు, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులకు పెన్షన్ ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానిదేనని రసూల్ మహమ్మద్ మీడియాకు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎటువంటి ఆంక్షలు పెట్టకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇచ్చారని రసూల్ గుర్తుచేశారు.

## ఉద్యమం ఆగదు...

### – 22వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె.

### దున్నపోతుకు వినతి ఇస్తూ నిరసన

ఒంగోలు, మేజర్‌న్యూస్ : అంగన్వాడి కార్యకర్తల సమ్మె మంగళవారంతో 22వ రోజుకు చేరింది. కలెక్టరేట్ వద్ద జరుగుతు ఆందోళనలో భాగా దున్నపోతుకు వినతిపత్రం ఇస్తూ నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని సిఐటి ఒంగోలు నగర ఉపాధ్యక్షులు దామ శ్రీనివాసులు ప్రారంభిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి వర్కర్స్ నారాయణరెడ్డి పరిష్కరించాలని న్యాయమైన డిమాండ్ల పరిష్కరించాలని కోరారు. కలిసి వేతనాలు ఇవ్వాలని సమాన పనికి సమాన వేతన ఇవ్వాలని సంక్షేపథకులు అమలు చేయాలని తదితరు డిమాండ్ల కోసం జరిగే సమ్మె పోరాటంగా పరిష్కారం అయ్యేంత వరకు సిఐటియు సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి, సిఐటియు ఒంగోలు నగర్ సిట మహేష్, యూనియన్ నాయకులు హేమ సిహెచ్ జ్యోతి, ప్రశాంత్, కె.వి సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రశేఖర్‌కు ఘన నివాళి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సిపిఐ ఒంగోలు నగర సహాయ కార్యదర్శి, విశాఖ కో పరేటివ్ బ్యాంక్ సమన్వయ సమితి సభ్యులు బొమ్మిశెట్టి చంద్రశేఖర్ మృతికి సిపిఐ నాయకులు నివాళులర్పించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న బొమ్మిశెట్టి చికిత్స పొందుతూ మంగళవారం వేకువ జామున మృతి చెందారు. ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, సిపిఐ రాష్ట్ర నాయకులు నల్లూరి వెంకటేశ్వర్లు( అన్న) చంద్రశేఖర్ పార్థివదేహంపై సిపిఐ జెండాను కప్పి నివాళులర్పించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ పూలదండ వేసి నివాళులర్పించారు. అలాగే దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్ర నాయక్, సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి పి.వి .ఆర్ చౌదరి , సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శులు ఎం వెంకయ్య, కే అరుణమ్మ, నాయకులు ఎం సి వెంకటేశ్వర్లు, ఎస్డి సర్దార్, ఉప్పుటూరి ప్రకాశరావు, నూనె మోహన్రావు, టీవీ శేషయ్య, కొండెపి మండల కార్యదర్శి లక్ష్మి, పోతినేని వెంకటేశ్వర్లు, కే అంజయ్య, కొత్తకోట వెంకటేశ్వర్లు, కారుమూడి నాగేశ్వరరావు, బొడ్డపాటి సుబ్బారావు, సుందరం, ఈ సందర్భంగా సిపిఐ కార్యకర్తలు ఎర్రజెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించి చంద్రశేఖర్ పార్థివదేహాన్ని సాగనంపారు.

## ఎన్. జి. ఓ. అసోసియేషన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



రేపల్లె మేజర్‌న్యూస్: అసోసియేషన్ ప్రచురించిన క్యాలెండర్ లో ఉద్యోగులకు ఉపయోగ పడే అనేక అంశాలను పొందు పరచడం జరిగిందని ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కె. అంకమ్మరావు, కె.వి.ఎస్. గంగాధరరావు తెలిపారు. మంగళవారం స్థానిక రోడ్లు, భవనాలశాఖ కార్యాలయం వద్ద ఎ.పి. యన్ జి ఓ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండరు ను అసోసియేషన్ రేపల్లె బ్రాంచ్ నాయకులు అవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ ఉద్యోగుల హక్కులను సాధించడంలో మంచి ఫలితాలు సాధిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు బాబురావు, శ్రీనివాసరావు, రాఘవయ్య, అలేఖ్య, ఝాన్సీ, కోటేశ్వరరావు, శివ రామకృష్ణ, పార్వతీశ్వరరావు, ఎల్లయ్య, రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షను ఉపయోగించుకోవాలి

- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమీషనర్



కర్లపాలెం, మేజర్‌న్యూస్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను గ్రామస్తులు ఉపయోగించుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమీషనర్ జె .నివాస్ అన్నారు.కర్లపాలెం మండలం పాతనందాయపాలెం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమంను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను పరిశీలించారు. గ్రామంలోని 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. రోగులకు ఆర్ డి ఓ రవీందర్ మందులను అందజేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా పంచాయతీ అధికారి ,ఎంపీడీఓ దాసరి రాం బాబు ,డి ఎం హెచ్ ఓ విజయమ్మ ,తసీల్దార్ కేశవ నారాయణ ,ఈ ఓ పి ఆర్ డి ఏలీషాబాబు ,పి హెచ్ సి వైద్యులు డాక్టర్ గోపినాథ్ ,డాక్టర్ సహనా బేగం ,కార్యదర్శి పద్మావతి ,ఎంపిటీసీ తాండ్ర సాంబశివరావు పాల్గొన్నారు.

## సమ్మె సైరన్ మోగించిన బాపట్ల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏ ఐ టి యు సి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏ ఐ టి యు సి అనుబంధ సంస్థ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఏపీ కాస్ కార్మికులకు గతంలో ముఖ్యమంత్రి పర్మినెంట్ చేస్తారని మాట ఇచ్చినారు. అలాగే సమాన పనికి సమాన వేతనం ఇవ్వవలసినదిగా సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఇచ్చింది. దీనిలో ఏదీ కూడా రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చలేదు. ఏపీ కాస్ అనే సిద్ధం పెట్టి పారిశుద్ధ్య కార్మికులను అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారు. బాపట్ల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సమ్మె నోటీసు ఇచ్చి ఉన్నాము. నోటీస్ ఇచ్చిన విధానం ప్రకారం దానికి ముందుగా రాష్ట్ర మున్సిపాలిటీలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతు న్నాము. అధికారులు మా రాష్ట్ర నాయకులు చర్చలకు పిలిపించారు,చర్చలు విఫలం అయినందున ది.3-01-2004 నుండి సమ్మె చేయబోతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ దళాయి వెంకట సుబ్బారావు, సెక్రెటరీ పొట్లూరి కామాక్షి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్. సత్యవతి, ట్రెజరర్ దళాయి దుర్గారావు, డివి సుబ్బారావు, కె. కుమారిబి. ఎలిజిబెత్ రాణి, సిహెచ్. వెంకటలక్ష్మి, పి. విజయలక్ష్మి, ఎన్. సత్యవతి, పి. సల్మాన్, డి. దుర్గమ్మ, డి. గోపమ్మ, ఎస్. దుర్గాదేవి, వై. లక్ష్మి పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమమునకు కేంద్ర ప్రభుత్వం వేలకోట్లు ఖర్చు





నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మనకు స్వతంత్రం వచ్చిన నాటి నుంచి అప్పటి పాలకులు కేంద్రంలో మత్స్యకారులకు మత్స్యశాఖ ఏర్పాటు చేయలేకపోయారని కేంద్ర మత్స్యశాఖ మంత్రి పర్షోత్తమ రూపా లా తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సాగర్ పరికరం యాత్ర లో భాగంగా మంగళవారం నిజాంపట్నం హార్బర్ లోనే ఏర్పాటు చేసిన సాగర్ పరికరం కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులను వారి స్థితిగతులను గుర్తించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మత్స్య శాఖను ఏర్పాటు చేసి కేంద్ర మంత్రిని నియమించి మత్స్యకారులకు వేలకోట్లు శాఖకు అందించిన ఘనత ప్రధానమంత్రికె దక్కిందన్నారు. నిజాంపట్నం హార్బర్ ను కేంద్ర మంత్రి దంపతులు సందర్శించి ఆనందం వ్యక్తం చేశారు. మత్స్యకారులు అభివృద్ధి చెందాలని అన్ని రాష్ట్రాల కన్నా ఆంధ్రప్రదేశ్ కి 37 వేల కోట్లు అందించిన ఘనత ప్రధానమంత్రి మోడీ ది అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన కెసిసి కార్డులను 150 మందికి అందించామన్నారు ఒక్కొక్క కార్డుదారునికి 45 లక్షల రూపాయలు సబ్సిడీపై లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం లోన్ల రూపంలో అందిస్తుందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో నాలుగు ఓడరేవులకు నిజాంపట్నం ఒకటి శాంక్షన్ చేయటం జరిగిందన్నారు. 450 కోట్ల రూపాయలతో ఫేస్ టు జట్టి రెండవ దశ నిర్మాణం శరవేగంగా జరుగుతుం దన్నారు. దేశంలో 88 టెక్నీషియన్ల ల్యాబ్ సెంటర్లు ప్రారంభించామని అందులో నిజాం పట్నానికి ఒకసెం టర్ కేటాయించటం జరిగింది అన్నారు. రాష్ట్రంలో ఆక్వా పరిశ్రమల్లో 4 ఉండగా అందులో నిజాం పట్నానికి ఒక పరిశ్రమ ప్రారంభించామన్నారు. ఇంకా మీ సమస్యలు విన్నానని వాటిని పరిశీలిం చే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలియజే చారు. మత్స్యకారులందరికి ధన్యవాదాలు తెలిపారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో ముఖ్యమ ంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మత్స్యకారులకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు ఇక్కడ మత్స్యకారులు మత్స్య సంపద ఎగుమతు లుచేయాలంటే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని కేంద్ర ప్రభుత్వం పరిశీలించి వారి ఇబ్బందులు తీరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మత్స్యకార జీవితాలలో వెలుగులు నింపాలని నెల్లూరు నుండి ఇచ్చాపురం వరకు పర్యటించి తీర ప్రాంతాలలో కోల్డ్ స్టోరేజీలు, తొమ్మిది జిల్లాలలో 10 ప్రాంతాలలో ఫిషింగ్ జటీ నిర్మాణాలు చేపట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా గృహ నిర్మాణాలు చేపట్టి ప్రధానమైన మత్స్యకారుల సమస్యలను తీర్చాలన్నారు. కార్యక్రమం ముందుగా బోటు ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మోపిదేవి శ్రీనివాసరావు ఆక్వా చెరువుల సాగును కేంద్ర మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు బోట్లకు జిపిఎస్ లు, లైఫ్ జాకెట్లు, కెసిసి కార్డులు, 45 లక్షల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.నందిగం సురేష్,రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు,వైఎస్సార్ పార్టీ ఇంఛార్జి డాక్టర్ ఈవూరి గణేష్,బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లిఖార్జున రావు,మత్స్య శాఖ జెడి సురేష్ అధ్యక్ష వహించగా కార్యక్రమంలో మత్స్య శాఖ కమిషనర్ కన్న బాబు, జెసి శ్రీధర్, ఆర్డిఓ.బి.ఎస్. షారోన్, ఏ డి సైదా నాయక్, తాసిల్దార్ నెహ్రూ బాబు, ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల హరినాథ్ బాబు, శ్రీమొగదారమ్మ తల్లి మేకనైజ్డ్ ఫిషింగ్ బోటు ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మోపిదేవి శ్రీనివాసరావు, మత్స్యకారులు,బోటు యజమానులు ఆయా శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 22వ రోజుకు చేరిన అంగన్వాడీలకు సమ్మె




భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో అంగన్వాడీలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరుతూ చేస్తున్న సమ్మె 22వ రోజు భట్టిప్రోలులో కొనసాగింది.ఈ సందర్భంగా దున్నపోతుకు వినతిపత్రం ఇచ్చి వారి నిరసనను తెలియజేశారు.అంగన్వాడి యూనియన్ మండల నాయకులు రమాదేవి,గృహలక్ష్మి, సూర్యలక్ష్మి మాట్లాడుతూ 22 రోజుల నుండి అంగన్వాడీ మహిళలు, గతంలో జగనన్న ఇచ్చిన హామీ అమలు చేయాలని సమ్మె చేస్తుంటే,సమస్యలను పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం దున్నపోతు పోతులాగా వ్యవహరిస్తున్నదని, అందుకనే దున్నపోతు కు వినతి పత్రం ఇచ్చి ఇప్పటికైనా మనసు మార్చుకొని అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరారు. మంగళవారం సమ్మె శిబిరం వద్దకు వచ్చిన ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎంఎ చిష్టి తన మద్దతును తెలియజేసి మాట్లాడుతూ మీరు చేస్తున్న సమ్మె న్యాయమైనదని జగనన్న ఇచ్చిన హామీ అమలు చేయమని అడుగుతుంటే,అడిగిన డిమాండ్స్ ను ప్రక్కన బెట్టి మంత్రుల కమిటీ అబద్ధాలను ప్రచారం చేస్తుందన్నారు. ఈసమ్మెను విచ్చినం చేయడానికి ఇప్పటివరకు ఏ ప్రభుత్వం చేయని విధంగా అంగన్వాడి సెంటర్ల తాళాలు పగుల గొట్టిన ఇటువంటి అసమర్థపు ప్రభుత్వాన్ని ఎప్పుడు చూడలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పి మనోజ్ కుమార్,అంగన్వాడి వర్కర్లు,హెల్పర్లు పాల్గొన్నారు.

## అయోధ్య రామమందిర అక్షింతలు పంపిణీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం నందు మంగళవారం నుంచి 7వ తేది వరకు పంపిణీ చేయబడునని ఆలయ అధ్యక్షులు ఓ.వెంకటయ్య తెలియజేశారు. ఈ అక్షతలు అయోధ్య రామ మందిరం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి మన దేవాలయంలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత ప్యాకింగ్ చేయబడినవి. ఈ అక్షతలు మన ఇళ్లల్లో పెట్టుకుంటే చాలా శుభం జరుగును. ఈ అక్షతలను శుభ కార్యాలల్లో, పుట్టిన రోజులల్లో, నూతన పంట వేసే పొలాలల్లో, పెళ్లి రోజులల్లో నూతన వ్యాపారం ప్రారంభించే షాప్ లల్లో పెట్టుకుంటే మనకు శుభం కలుగును. ఈ అవకాశాన్ని యావత్ మంది భక్తులు సద్వినియోగపర్చుకోవాలని, దేవాలయం కువచ్చి తీసుకోగలరని ఆలయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఓ.వెంకటయ్య యాదవ్, చల్లా రమేష్ యాదవ్, దేవాలయ పాలకమండలి శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం తెలియచేశారు.

# పదవీ విరమణ చేసిన సైనికుడు రవీంద్రారెడ్డికి ఘన సత్కారం



కర్లపాలెం ,మేజర్‌న్యూస్: దుండివారిపాలెం గ్రామానికి చెందిన వారి రవీంద్ర రెడ్డి 19 ఏళ్లపాటు సైనికునిగా దేశ రక్షణలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి పదవి విరమణ చేసి సోమవారం స్వగ్రామానికి వచ్చిన సందర్భంగా దుండివారిపాలెం యువకులు గ్రామ పెద్దల సహకారంతో గ్రామంలోనికి ఘన స్వాగతం పలికారు. రామాలయం వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక వేదికపై రవీంద్రారెడ్డి దంపతులను, ఆయన తల్లిదండ్రులను ఘనంగా బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ,ఏపీ అసెంబ్లీ చీఫ్ మార్షల్ దుండి ఏడుకొండల రెడ్డి లు సన్మానించారు.ఈ సందర్భంగా తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ సైన్యంలో ఎన్నో కష్ట నష్టాలను ఎదుర్కొని కఠినమైన వాతావరణ పరిస్థితులలో ఉగ్రవాదులతో పాటు , పొరుగు దేశాల సైనికులతో పోరాడి విశ్రాంతి కోసం ఇంటికి వచ్చే సైనికులను గౌరవించుకోవడం మనందరి బాధ్యత అని గుర్తు చేశారు. అటువంటి ఆదర్శంను దుండివారిపాలెం గ్రామస్తులు చేసి చూపించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు సుంకర శేషగిరిరావు ,పుట్టా అదిశేషారెడ్డి ,తోట దుర్గారావు ,షేక్ కరిముల్లా ,డి.వెం కటేశ్వర్లు ,రుక్మాదరావు ,వీరాస్వామి ,పివిఎస్ రెడ్డి ,గ్రామ పెద్దలు, మాజీ సైనికులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సూర్య నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: నేటి దినపత్రిక సూర్య ఆరంభము నుండి వేద బడుగు బలహీన వర్గాల పక్షాన అక్షర సమరం సాగిస్తుందని వెలిగండ్ల మండల టిడిపి అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో సూర్య 2024 నూతన సంవత్సర క్యాలెండర్ని ఆవిష్కరణలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యక్షరం ప్రజల పక్షం నినాదంతో నిష్పక్షపాతంగా వార్తలు పరిశీలిస్తున్న నేటి దినపత్రిక సూర్య అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ రైతు అధ్యక్షులు కేలమే ఇంద్రభూపాల్ రెడ్డి మాట్లాడుతూ అనునిత్యం ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తున్న సూర్యదినపత్రిక యాజమాన్యానికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో సూర్య దినపత్రిక ప్రజల పక్షాన నిలబడి ప్రజల హృదయాలు నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి సల్మాన్ రాజ్, మండల రైతు అధ్యక్షులు మీనిగా కాశయ్య, మండల క్లస్టర్ ఇంచార్జ్ కారంపూడి వెంకటేశ్వర్లు, టిడిపి మండల ఉపాధ్యక్షులు మొటాటి వెంకటసుబ్బారెడ్డి, తెలుగుదేశం నాయ కులు మాల్యాద్రి, వెంకట సుబ్బా రెడ్డి, ఉమ్మడిచెరువు గ్రామ కమిటీ అధ్యక్షు లు తదితరులు స్థానిక నేటి దినపత్రిక సూర్య విలేకరి చిట్టి నరసింహారావు పాల్గొన్నారు.

## మండలంలో బూచేపల్లి పర్యటన



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని శివరాంపురం గ్రామములో అనారోగ్యంతో బాధపడుతున్న పార్టీ సీనియర్ నాయకులు రామూర్తిని దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పరామర్శించి ఆరోగ్య సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మాధవరం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కొడిమెల వెంకటరావు కుమారులను పరామర్శించి సమస్యను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి వారికి వైద్య సదుపాయాలు అందిస్తానని హామీ ఇచ్చి 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మాధవరం గ్రామములో వికలంగుడైన కోడిమెల సుబ్బయ్య తనకు మూడు చక్రాల బండి కావాలి అని కోరగా వెంటనే మంజూరు చేసి పంపిస్తాను అని హామీ ఇచ్చారు. గ్రామంలో సోము శివారెడ్డి తల్లి దశ దినకర్మలో పాల్గొని నివాళుర్పించారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపీపీలు పోశం మధుసూదన్ రెడ్డి, కోట రామిరెడ్డి, జీ.మోషే, వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఐ.సుబ్బా రెడ్డి, గువ్వల శ్రీనివాస్ రెడ్డి, తూము పెద్ది రెడ్డీ, సర్పంచ్ సుబ్బారావు, జిల్లా వైసీపీ యూత్ ప్రధాన కార్యదర్శి జక్కుల రామకృష్ణ, అనపర్తి యోహాను పాల్గొన్నారు.

## అభాగ్యలకు అండగా డిబిఆర్‌సి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మిచాంగ్ తుఫాన్ కారణంగా గూడు కోల్పోయి, అనాధలుగా మిగిలిపోయి నిరాశ్రయులలైన యానాది కుటుంబాలకు మంగళవారం తాళ్లూరు మండలం లక్కవరం గ్రామంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ సహకారంతో దుప్పట్లు, చీరలు వారి నివాస ఉంటున్న పూరి గుడిసెలకు టార్పలిన్ పట్టలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సాడ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ గురజాల రాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలు యానాదులు అందుకొనుటలో చాలా వెనకబడి ఉన్నారని, అవి అన్ని తీసుకొని ఆర్థికంగా స్థిరపడాలని ఆయన తెలియజేశారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజినల్ కో-ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ నేటి సమాజంలో వెనుకబడిన యానాదులు సమాజం పట్ల అవగాహనతో వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధి కొరకు డిబిఆర్‌సి చేస్తున్న సామాజిక కార్యక్రమాలు ఎంత ఉపయోగ పడతాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్కవరం గ్రామ సచివాలయ సిబ్బంది, వెల్ఫేర్ అసిస్టెంట్ ఏ.సాధన, డిజిటల్ అసిస్టెంట్ ఎన్.రాజేష్, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఏరియా కో ఆర్డినేటర్ గోపనబోయిన వెంకటరావు, గాలి సుబ్బారావు, గర్నెపూడి ఆనందరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. తదుపరి యానాది పిల్లలకు పోషక విలువలతో కూడిన జ్యూస్‌ను ఇచ్చారన్నారు.

## రెండు గ్రామాల్లో వికసిత్ భారత్ యాత్ర

వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించేందుకు ప్రారంభించిన వికసిత్ భారత యాత్ర కార్యక్రమాన్ని మంగళవారం మండలంలోని జంపని,పోతుమర్రు గ్రామాల్లో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం వివిధ శాఖల ద్వారా ప్రజలకు అందిస్తున్న పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను వీడియోల ద్వారా తెలియపరిచారు. జంపనిలో సర్పంచ్ చుండూరు పెద మరియమ్మ, పంచాయతీ కార్యదర్శి వివేకానంద,పోతుమర్రు లో మండల వైద్యాధికారి వెంకట సురేష్ బాబులు మాట్లాడుతూ వివిధ శాఖలకు చెందిన కేంద్ర ప్రభుత్వ పథకాలను సచివాలయాల ఉద్యోగులు,ప్రజలకు చేరువ చేసేందుకు విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యాలయాల సిబ్బంది,సచివాలయాల సిబ్బంది,ఎంపీటీసీలు,వార్డుల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పడవలకు సీఎన్జీ గ్యాస్ ఇంజన్లు ప్రవేశపెట్టాలి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: సముద్రంలో మత్స్య వేటకు వెళ్లే పడవలకు సిఎన్జి గ్యాస్ ఇంజన్లు ప్రవేశ పెట్టడం వల్ల పెట్టుబడి ఖర్చు తగ్గించగలరని శ్రీ మొగ ధారమ్మ తల్లి మేకనైజ్డ్ ఫిషింగ్ బోర్డ్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మోపిదేవి శ్రీనివాసరావు కేంద్రం మంత్రికి విన్నవించారు మంగళవారం నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ ను పరిశీలించడానికి వచ్చిన కేంద్రమంత్రి రూపాల కు మత్స్యకారుల సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు మోపిదేవి మాట్లాడుతూ సముద్ర తీర ప్రాంతాలలో టూరిజం పెంపొందించి అందులో మత్స్యకార కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వడం ద్వారా వారి జీవనోపాధికి తోడ్పాటు అందించిన వారు అవుతారని ఆయన కోరారు అదేవిధంగా సముద్ర ఇన్లాండ్ మత్స్యకార పడవలకు ఇన్సూరెన్స్ కల్పించి సదరు





ఇన్సూరెన్స్ నందు 75% వాటర్ కేంద్ర ప్రభుత్వం భరించాలని తద్వారా మత్స్యకారులందరూ నిర్భయంగా వేట చేసుకోగలరని ఆయన కోరారు చేపల వేటకు కావలసిన పడవలు ఫలాలు బోట్లు ఐస్ బాక్సులు ఇంజన్లు సముద్ర రక్షణ పరికరాలను 75% రాయితీతో మత్స్యకారులకు అందించడం వలన మా కుటుంబాలు కొంత మెరుగుపడతాయని ఆయన కోరారు మరపడవలకు అందించే హెచ్ ఎస్ డి సబ్సిడీ డీజిల్ నందు కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకం మినహాయింపు కల్పించే పద్ధతిని పునరుద్ధించాలని ఆయన కోరారు.

# చంద్రబాబు సభను విజయవంతం చేయండి

వెలిగండ్ల,మేజర్‌న్యూస్: తెలుగుదేశం జాతీయ నాయకులు మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు చంద్రబాబు నాయుడు తలపెట్టిన కనిగిరి జరగనున్న మొదటి సభను విజయవంతం చేయాలని నియోజకవర్గం క్లస్టర్ ఇంచార్జ్ దొడ్డ వెంకటసుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం వెలిగండ్ల తెలుగుదేశం కార్యాలయంలో మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన టిడిపి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 5వ తేదీ కనిగిరిలో జరగనున్న చంద్రబాబు నాయుడు సభకి భారీగా తరలిరావాలని కోరారు. ఈ సభ రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతుందని ఈ కార్యక్రమానికి మండలం నుండి భారీ సంఖ్యలో 10వేల మంది తరలిరావాలని మండల నాయకులు దీనిపై దృష్టి సారించి జన సమీకరణ అనుకున్న మేరకు పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోన



ప్రతాప్, నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభుపాల్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి యద్దనపూడి సాల్మన్ రాజ్, మండల తెలుగు రైతు అధ్యక్షులు మినీగా కాశయ్య, కొండు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మొటాటి సుబ్బారెడ్డి, అధికార ప్రతినిధి గంజి రాజశేఖర్ రెడ్డి, బొబ్బ భూపాల్, చందా బాలకాశి రెడ్డి, వెన్న రమణారెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 8వ రోజు కొనసాగిన మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మె

గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్‌లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న నిరవధిక సమ్మె ఎనిమిదవ రోజు కొనసాగింది సమ్మెలో భాగంగా స్థానిక గిద్దలూరు నగర పంచాయతీ కార్యాలయం దగ్గర ఒంటి కాలుపై నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జి.నాగయ్య మౌలాలి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది రోజుల నుంచి మున్సిపల్ లో పనిచేసే కార్మికులందరూ సమ్మె చేస్తుంటే సమస్యను పరిష్కరించకుండా బెదిరింపులు దిగడం సరైనది కాదని అన్నారు. ఎన్నికల అప్పుడు వచ్చిన హామీని అమలు చేయాలని. సమాన పనికి సమాన వేతనం కాంట్రాక్ట్ ఉద్యోగస్తుల రెగ్యులరైజేషన్ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు అందరికీ హెల్త్ రిస్క్ అలవెన్స్ అమలు చేయాలని జీవో నెంబర్ 30 ప్రకారం కార్మిక శాఖ ప్రాతిపదికన ఇంజనీరింగ్ కార్మికులకు అందరికీ వేతనాలు చెల్లించాలని కరోనా వరదల సందర్భంగా



తీసుకున్న కార్మికుల అందరి పేర్లు చేర్చాలని రిటైర్డ్ అయిన తర్వాత కార్మికులకు అందరికీ జీవితంలో సగం పెన్షన్ అమలు చేయాలని పెరుగుతున్న జనాభా కనుగొనగా వివిధ మున్సిపాలిటీలో కార్మికులను అదనంగా తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఏ నిరసన కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.మురళి మస్తాన్ రెడ్డి, పుల్లయ్య, రంగస్వామి, ఐ.చంటయ్య, వెంకటయ్య, సీఐటీయూ నాయకులు టి.ఆవులయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రామలయ అక్షింతలు గ్రామాలలో పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: విశ్వ హిందు పరిషత్ ఆధ్వర్యంలో అయోధ్య రామాలయం నుంచి కర్లపాలెంకు అయోధ్య రామాలయం నుంచి అక్షింతలు వచ్చాయని విశ్వ హిందు పరిషత్ బాపట్ల సభ్యులు నందిపాటి నాగమల్లేశ్వరావు తెలిపారు. మండలం లోని పలు గ్రామంలోని దేవాలయాలకు విశ్వ హిందు పరిషత్ సభ్యులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగమల్లేశ్వరరావు మాట్లా డుతూ ఈ అక్షింతలతో పాటు అయోధ్య రామ మందిరం ఫొటో కట్టడం , విశేషాలను తెలిపే కరపత్రంను పంపిణీ చేశామన్నారు. గ్రామంలోని అందరికీ సరిపడే విధంగా మరికొన్ని బియ్యంను కలుపుకుని ప్రతి ఇంటికి పంపిణీ చేయాలని సూచించారు. ఈ అక్షింతలు ఈ నెల 22 న స్వామి వారి ప్రతిష్ట ,కల్యాణం జరిగిన తరువాత శిరస్సున ఉంచుకోవలన్నారు.ప్రతి ఇంటిలో తప్పనిసరిగా 22 న 5 దీపాలు వెలిగించి 2 దీపాలు ఇంట్లో దేవుని పాటాల వద్ద ,రెండు దీపాలు ఇంటి ప్రధాన ద్వారం వద్ద ,ఒకటి తులసి మొక్క వద్ద ఉంచాలని సూచించినట్లు నాగమేల్లేశ్వరరావు తెలి పారు.ఈ కార్యక్రమంలో ముద్దుల వెంకటేశ్వర్లు ,రామకృష్ణ పాల్గొన్నారు.

## 22వ రోజు కొనసాగిన అంగన్వాడీల సమ్మె

గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్న సమ్మె 22వ రోజు గిద్దలూరు ప్రాజెక్టు కొనసాగింది. 22వ రోజు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ధర్నా శిబిరాల దగ్గర అంగన్వాడీల సమస్యలపై దున్నపోతుకు అర్జీవడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ నాయకురాలు



డి.స్వర్ణ ఏమున్నా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గత 22 రోజుల నుంచి అంగన్వాడీలు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం సమస్యను పరిష్కరించకుండా జటిలం చేస్తుందని అన్నారు సమస్య పరిష్కారం అయ్యేంత వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. సమస్య పరిష్కరించకపోతే రేపు మూడవ తేదీన అన్ని జిల్లా కలెక్టరేట్ దగ్గర సామూహిక ధర్నా చేస్తామని అన్నారు. అంగన్వాడీ గొంతెమ్మ కోరికలు కాదని ఎన్నికల అప్పుడు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని అన్నారు. అంగన్వాడీలకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ప్రతి అంగన్వాడీ ఆయాకు గ్రాడ్యుటి అమలు చేయాలని, ధరలకు అనుగుణంగా కనీస వేతనం అమలు చేయాలని తెలంగాణ కన్నా వెయ్యి రూపాయలు ఎక్కువ ఇస్తానని ఎన్నికల అప్పుడు ఇచ్చిన హామీని అమలు చేయాలని, రిటైర్డ్ అయిన తర్వాత అంగన్వాడి ఆయాకు టీచర్‌కు జీవితంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలని, ఐసిడిఎస్‌కు సరిపడేంత బడ్జెట్ కేటాయించాలని, వైయస్సార్ పోషక ఆహార మెనూ చార్జీలను పెంచాలని నాణ్యమైన ఆహారపు వస్తువులు ఇవ్వాలని, ఐసిడిఎస్ ఖాళీలను భర్తీ చేయాలని, మినీ వర్కర్ మెయిన్ వర్కర్‌గా గుర్తించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

## జాబ్ క్యాలెండర్ ఎక్కడ యార్లగడ్డ గోపి

వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: అలనాటి ప్రతిపక్ష నేత,ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన ఎన్నికల ప్రచారంలో ప్రతీయేటా జనవరి 1వ తేదీన జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని,రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న 2లక్షల 30 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని,రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వా పాఠశాలలో ఉన్న మొత్తం ఉపాధ్యాయ ఖాళీ ఉద్యోగాలను కలిపి మెగా డీఎస్సీ గా నిర్వహిస్తామని, రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతకు హామీ ఇచ్చి,నేడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని కాంగ్రెస్ పార్టీజిల్లా బీసీ సెల్ అధ్యక్షులు యార్లగడ్డ గోపి విమర్శించారు.మంగళవారం వేమూరు లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి దాదాపుగా ఐదు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికీ ఒక్క జనవరి 1తేదిన కూడా జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని, మెగా డీఎస్సీ ఊసే మర్చిపోయారని,వారు భర్తీ చేస్తానన్న 2 లక్షల 30వేల ఉద్యోగాల సంగతేంటని ప్రశ్నించారు.జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చకుండా మాట తప్పి,మడమ తిప్పి రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతను మోసం చేశారనిపేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జరిగే 2024 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ క్రియాశీలకంగా రాబోతుందని,కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ ప్రభుత్వ శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు.ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించేందుకు ప్రజలు సిద్ధం కావాలని గోపి కోరారు.

## చంద్రబాబును కలిసిన కోటపాటి జనార్థన్‌రావు

(సూర్యప్రతినిధి, ఒంగోలు)

ప్రముఖపారిశ్రామిక వేత్త, తెలుగుదేశం పార్టీ నాయకులు కోటపాటి జనార్థన్‌రావు తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కోటపాటి జనార్థన్‌రావు చంద్రబాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలుతెలిపారు. అయితే కోటపాటి జనార్థన్‌రావు ఉమ్మడి ప్రకాశంజిల్లాలో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చేందుకు గత కొంత కాలం నుంచి సిద్ధమైనారు. ఈ తరుణంలో ఆయన ఉమ్మడి ప్రకాశంలో పోటీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకొని చంద్రబాబుతో తన అభిమతాన్ని తెలియజేయడం జరిగింది. ఈక్రమంలో గత రెండు రోజులనుంచి ఆయన వరుసగా చంద్రబాబును కలవడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.



## ప్రజా వ్యతిరేక నిర్ణయాలే జగన్‌కు రాజకీయ సమాధి కట్టబోతున్నాయి

- చంద్రబాబు కనిగిరి బహిరంగ సభను విజయవంతం చేయాలి

- దర్శి నియోజకవర్గ తెదేపా నాయకులు, కార్యకర్తలతో ప్రత్తిపాటి భేటీ





దర్శి, మేజర్‌న్యూస్: ప్రజాభిప్రాయానికి భిన్నంగా తీసుకున్న ప్రజావ్యతిరేక నిర్ణయాలే ఈరోజు జగన్‌రెడ్డికి శాపంగా మారుతున్నాయి. రానున్న రోజుల్లో అవే జగన్‌కు రాజకీయ సమాధి కట్టబోతున్నాయన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. రెండో విడత ఇన్‌ఛార్జులను ప్రకటించిన తర్వాత వైకాపాలో మరింత ప్రకంపనలు రావడం ఖాయమన్న ప్రత్తిపాటి, ఆ దెబ్బతో వైకాపా దుకాణం సర్దుకున్న ఆశ్చర్య పోవాల్సిన పరిస్థితి ఉండదన్నారు. ప్రతిపక్షాల అవసరం లేకుండానే ఆ పార్టీ వారే జగన్‌రెడ్డిని ఇంటికి సాగనంపుతారని అన్నారు. జగన్‌రెడ్డి వదిలిన బాణమే తిరిగి ఏపీకి రాబోతుందని తెలిపారు. ఆ పార్టీ నాయకులు, జగన్‌రెడ్డి కుటుంబసభ్యులే జగన్‌రెడ్డిని నామరూపాలు లేకుండా ఓడిస్తారని పేర్కొన్నారు. ఏ సమయంలో జగన్‌రెడ్డి వై నాట్ 175 అన్నాడో గాని తెదేపా 175 స్థానాల్లో విజయం సాధించబోతుందని స్పష్టం చేశారు. తన అరాచక పాలనకు తోడు నిండుసభలో చంద్రబాబును అవమానించిన రోజే జగన్ తన గొయ్యి తాను తవ్వుకున్నాడని, ఇప్పుడా పర్యవసనాలు అతడికి బాగా తెలిసి వస్తున్నాయన్నారు ప్రత్తిపాటి. చంద్రబాబు చాణక్యం, వ్యూహాత్మక ఎత్తుగడలతో విలవిల్లాడే పరిస్థితి తెచ్చుకున్నారని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 5న కనిగిరిలో సమర శంఖారావం బహిరంగ సభ నిర్వహించనున్న దృష్ట్యా మంగళవారం దర్శి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు ప్రత్తిపాటి. పార్టీ అధిష్ఠానం ఆయన్ను దర్శి నియోజకవర్గ కోఆర్డినేటర్ నియమించడంతో చంద్రబాబు సభను విజయవంతం చేసినందుకు చేపట్టాల్సిన చర్యలు, ఏర్పాట్లపై స్థానిక నేతలతో చర్చించారు. జనసమీకరణపై నియోజకవర్గం పరిధిలోని పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రత్తిపాటి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రత్తిపాటి ఈ క్షణం చంద్రబాబు ఊ అంటే వైకాపా ఖాళీ అయ్యే పరిస్థితి తెచ్చుకున్నారన్నారు. కానీ తెలుగుదేశం, జనసేన తలుపులు మూసేయడంతో ఇతర ప్రత్యమ్నాయాలు వెదుక్కునే పనిలో వైకాపా నేతలంతా బిజిబిజీ ఉన్నారని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు.

## చంద్రబాబు బహిరంగ సభను విజయవంతం చేయండి

### - టిడిపి కార్యకర్తల సమావేశంలో పువ్వాడి వెంకటేశ్వర్లు

పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 5న కనిగిరిలో నిర్వహించనున్న ఎన్నికల శంఖారావం బహిరంగ సభకు పార్టీ శ్రేణులు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి



వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని శేషమహల్ కాంప్లెక్స్ లో టిడిపి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని మొదటగా ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని కనిగిరిలో ఎన్నికల శంఖారావం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి వేలాది మంది కార్యకర్తలు తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు యారవ శ్రీనివాసులు, సయ్యద్ అమీర్ బాబు,యలమందల రహీముల్లా, అడుసుమల్లి ప్రభాకర్, సందాని, పువ్వాడి వెంకట్ చౌదరి, షేక్. గౌస్ బాషా, బైరెడ్డి నాగార్జున రెడ్డి, ఎలికా నాగశేషులు, గట్లా కొండారెడ్డి, పువ్వాడి రామారావు, పందిటి హరీష్, రేగలగడ్డ కోటయ్య, మద్దిశెట్టి రమాదేవి, ఆవుల రమణమ్మ, ఉప్పలపాటి హరిబాబు, హజరత్, మన్నే నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక పింఛన్ల పెంపుతో జగన్ మోహన్‌రెడ్డి సామాన్యులకు దగ్గరైనారు

కందుకూరు, మేజర్‌న్యూస్: సామాజిక పింఛన్లకు 23 వేల కోట్లు సంవత్సరానికి ఖర్చు చేస్తున్న ఏకైక ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి




ప్రభుత్వమని ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి అన్నారు. మంగళవారం వైయస్సార్ పెన్షన్ కానుక పెంపు కార్యక్రమం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిధర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలోని వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమం కోసం జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పింఛన్ల పెంపు వల్ల జగన్మోహన్ రెడ్డి సామాన్యుల గుండెల్లో గుడికట్టుకుని ఉన్నారన్నారు. వయోవృద్ధులను మానవతా దృక్పథంతో ఆదుకుంటున్న ఏకైక ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలో 60 లక్షల పై చిలుకు సామాజిక పింఛన్దారులు పింఛన్ తీసుకుంటున్నారని ఇది గత ప్రభుత్వంతో పోలిస్తే రెండు రెట్లు అధికమని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ విద్యాధరి, ఎంపీడీవో రవి శేఖర్, ఎంపిపి, జడ్పీటిసి, ఏడిఏ అనసూయ ,ఏవో. రాము సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## లింగసముద్రంలో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ

లింగసముద్రం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన లింగసముద్రం పంచాయతీ లోని రామకృష్ణాపురం గ్రామంలో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రకాశం జిల్లా టిడిపి అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ , కందుకూరు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ



సందర్భంగా వారు మినీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని దోచుకు తింటున్న జగన్మోహన్ రెడ్డిని ఇంటికి సాగనంపాలని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఇంటూరి నాగేశ్వరరావు ప్రచారం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో కందుకూరు నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఇంటూరి నాగేశ్వరరావు పోటీ చేస్తారని, ఆయనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నూకసాని బాలాజీ కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వేముల గోపాలరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు గాలంకి ప్రసాదు, జనసేన నాయకులు అడపా శ్రీనివాసరావు, టిడిపి - జనసేన నాయకులు పాల్గొన్నారు.

### రా..కదలిరా కార్యక్రమం ఏర్పాట్లు పరిశీలించిన ఇంటూరినాగేశ్వరరావు

కందుకూరు, మేజర్‌న్యూస్: రా..కదలిరా కార్యక్రమంలో భాగంగా ఈనెల 5వ తేదీన కనిగిరిలో నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభ



జరగనున్న నేపథ్యంలో ఏర్పాట్లను ఉమ్మడిప్రకాశం జిల్లా టిడిపి నేతలతో కలిసి కందుకూరు తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పరిశీలించారు. అనంతరం మీడియా సమావేశంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు బహిరంగ సభను విజయవంతం చేసేలా నాయకులంతా సమిష్టిగా కృషి చేయాలని నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.

## కదిరికి శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి మాజీశాసనసభ్యులు,వైసిపి నాయకులు కదిరిబాబురావును మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు



తెలిపారు. సోమవారం రాత్రి హైదరాబాద్ జూబ్లీహిల్స్ కదిరి నివాసంలో మండల సీనియర్ నాయకులు పాలగుల్ల మల్లికార్జునరెడ్డి,మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి అధ్వర్యంలో పలువురు నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా నూతన సంవత్సరంలో సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో నియోజవర్గ ప్రజలకు సేవలు అందించే విధంగా ఉన్నత పదవులు అధిరోహించి మరిన్ని అభివృద్ధిచేసి ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో కదిరిబాబురావును



కలిసినవారిలో వైస్ యంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి,పాలగుళ్ళ మల్లికార్జునరెడ్డి, బత్తుల రమణయ్య, సిద్దు వెంకటరెడ్డి, తులాబందుల శ్రీను,కటకం సత్యనారాయణ,శ్రీరాంశ్రీనివాసులు,పాలిశెట్టి సత్యం, తులాబందుల రవీంద్ర, తిరుమలశెట్టి నాయుడు, బసివి శేఖర్, జక్కానరసయ్య, చోడా రవిచంద్రారెడ్డి, వెంకటేశ్వర్లు, సతీష్ రెడ్డి, శివారెడ్డి, కృష్ణారెడ్డి, జి.రంగారెడ్డి,తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 2వ అంతర్జాతీయ తెలుగు మహాసభలో పొన్నూరుకి పూర్ణకుంభ పురస్కారం



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాజరాజ నరేంద్రుని పట్టాభిషేక సహస్రాబ్ది సందర్భంగా ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం లోని గైట్ కళాశాల ప్రాంగణంలో 5,6,7 తేదీలలో నిర్వహిస్తున్న 2వ అంతర్జాతీయ తెలుగు మహాసభలు-2024లో 5వ తేదీ ఆదికవి నన్నయ వేదికపై ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, స్వర్ణ కంకణ గ్రహీత పొన్నూరు వేంకట శ్రీనివాసులకి పూర్ణకుంభ పురస్కారం ప్రదానం చేస్తున్నట్లు ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు గజల్ మాస్ట్రో గజల్ శ్రీనివాస్ నుంచి ఆహ్వానం అందినట్లు తెలిపారు. సాహితీ సదస్సులో ప్రసంగిస్తూ ప్రకాశంజిల్లా సాహిత్య కీర్తిని ఇనుమడింపజేస్తున్న పొన్నూరు వేంకట శ్రీనివాసులును ప్రకాశంజిల్లా రచయితల సంఘం కార్యదర్శి, అడిషినల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ యత్తపు కొండారెడ్డి, కోశాధికారి కె.వి.రమణారెడ్డి, కార్యవర్గ సభ్యులు, ముస్లిం రచయితల సంఘం అధ్యక్షులు షేక్ మహబూబ్ జాన్, అన్నమయ్య సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షులు ఐ.మురళీకృష్ణ, అక్కినేని కళాపరిషత్ అధ్యక్షులు కల్లగుంట కృష్ణయ్య, అక్షరసాహితీ సమితి అధ్యక్షులు ఎంవీఎస్ శాస్త్రి, విశ్వ కళాభారతి అధ్యక్షులు నాదెండ్ల జ్వాలా ఉమామహేశ్వర శర్మ, ఒంగోలు కల్చరల్ మీడియా అసోసియేషన్ అధ్యక్షుడు మా మూర్తి, ఎర్రన్న సాహిత్య పరిషత్ అధ్యక్షుడు మైనంపాటి సాయికుమార్, పలు సంగీత, సాహిత్య, సాంస్కృతిక, కళాసంఘాల ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## చైర్మన్ విక్టర్ ప్రసాద్‌ను కలిసిన దళిత సంఘ నేతలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎస్సీలకు పోస్టులు రాకుండా తప్పుడు రోస్టర్ పాయింట్లతో ఎయిడెడ్ టీచర్ పోస్టుల్ని భర్తీ చేసిన ప్రకాశం జిల్లా డీఈఓ వివిఎస్ సుబ్బారావు తదితరులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని, జనవరి 17న ఎస్సీ కమిషన్ విచారణకు హాజరు కావాలని ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ ఆదేశించారు. మంగళవారం దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు చప్పిడి వెంగళరావు ఆధ్వర్యంలో ఎస్సీ, బీసీ సంఘాల నాయకులు కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్‌ను కలిశారు. ఈ సందర్భంగా, చప్పిడి వెంగళరావు, కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ తో మాట్లాడుతూ డీఈఓ, ఆర్జెడి బాధ్యతలు నిర్వర్తిస్తున్న సుబ్బారావు, ప్రకాశం జిల్లాలో 2023 అక్టోబర్ నుంచి 50 ఎయిడెడ్ టీచర్ పోస్టుల భర్తీకి అనుమతి మంజూరు చేశారన్నారు. మొదట సారి ఓపెన్ కాంపిటేషన్ ద్వారా భర్తీ కాబడి, రిటైర్మెంట్ వలన ఖాళీ అయిన ఈ 50 పోస్టుల్ని, రెండవ సారి భర్తీ చేస్తున్నందున, 2వ రోస్టర్ పాయింట్ (2/100) ఎస్సీ మహిళలకు కేటాయించాల్సి ఉందన్నారు. అయితే సుబ్బారావు ఎస్సీ మహిళలకు ఒక్క పోస్టు కూడా దక్కకుండా, దాదాపు అన్ని పోస్టులు ఓపెన్ కాంపిటీషన్ రోస్టర్ పాయింట్ అయిన 1/100 ద్వారానే భర్తీ చేసేందుకు అనుమతి మంజూరు చేశారన్నారు. అలాగే జనవరి 17 న ఎస్సీ కమిషన్ ముందు హాజరుకావాలని డిఇఓ సుబ్బారావు తదితరులను ఆదేశించారు.

# శ్రీరామ్ హాస్పిటల్‌లో మహిళా జనరల్ సర్జన్ స్పెషలిస్ట్ సేవలు ప్రారంభం

### హాస్పటల్ అధినే డాక్టర్ చాపల వంశీకృష్ణ, శాంతకుమారి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు గుంటూరు రోడ్డులోని మన శ్రీరామ్ మల్టి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో మహిళా జనరల్ సర్జన్ స్పెషలిస్ట్ వైద్య సేవలు ప్రారంభమైయ్యాయి. జనరల్, లేపరోస్కోపిక్ సర్జరీ డిపార్ట్‌మెంట్ నందు వైద్య సేవలు అందించుటకు గాను డా. ఎండ్లూరి జెరుషా జాస్మిన్ మంగళవారం నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఒంగోలు ఆర్టీసీ డిపోలో డిప్యూటీ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎండ్లూరి ప్రభాకర్ రావు అమ్మాయి డా. జెరుషా జాస్మిన్ అని హాస్పటిల్ అధినేత చాపల వంశీ కృష్ణ తెలియజేశారు. ఒంగోలు కమ్మ పాలేనికి చెందిన డా. జెరుషా జాస్మిన్ మన ప్రకాశం జిల్లాలోనే మొట్టమొదటి, ఏకైక మహిళా జనరల్, లేపరోస్కోపిక్ సర్జన్ కావడం విశేషం. అన్ని రకాల జనరల్ సర్జరీ సమస్యలతో పాటు మహిళలో వచ్చే కొన్ని రకాల ప్రత్యేకమైన వ్యాధులు రొమ్ము గడ్డలు, ఫిస్టుల, ఫిషర్, పైల్స్, మొదలైన వాటికి ఎటువంటి సంకోచం లేకుండా మెరుగైన చికిత్స లభించడానికి అవకాశం ఉంటుంది. ఈ మహిళా జనరల్, లేపరోస్కోపిక్ సర్జన్ సేవలను ప్రకాశం జిల్లా ప్రజలు వినియోగించుకోవాల్సిందిగా కోరారు. పేద ప్రజలు ప్రతి నెల మొదటి గురువారం జరిగే వైద్య శిబిరంలో ఈ మహిళా జనరల్ సర్జన్ డా. జెరుషా జాస్మిన్ సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు.



ఈ సందర్భంగా శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు స్త్రీలు, ప్రసూతి వైద్య నిపుణులు డా.చాపల శాంత కుమారి, ఎముకల వైద్య నిపుణులు డా. చాపల వంశీ కృష్ణ, ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డా. నాగిడి కుమార్ వర్మ, జనరల్ ఫిజీషియన్ డాక్టరు సానల ధీరజ్ బాబు, చిన్న పిల్లల వైద్య నిపుణులు డా. హరి కృష్ణ ప్రసాద్ యెర్రు, దంత వైద్య నిపుణురాలు డాక్టర్. నందలూరు సరయు, ఫిజియోథెరఫీ డాక్టర్ పొక్కినగారి ఏడుకొండలు, డా. సౌమిత్ర పల్లవ్. డా. జ్యోత్స్న, డా. సంతోష్, అలాగే హాస్పిటల్ మేనేజర్ సుధాకర్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆర్యలు డా.జెరుషాని అభినందించారు.

## మంచి మనిషిని కోల్పోయాం

### నేడు ఒంగోలులో శ్రీపతి నారాయణ ఆదరణ స్తుతికూడిక



ఒంగోలు, మేజర్‌న్యూస్ :శ్రీపతి నారాయణ ఆదరణ స్తుతి కూడిక నగరంలోని అన్నవరప్పాడు 4వ లైన్‌లోని మా స్వగ్రామం నందు నేడు జరుగుతుందని బంధువర్గం తెలియజేసింది. ఉదయం 10 గంటల నుండి కార్యక్రమం ప్రారం భం కానున్నట్లు ఆయన కుమారుడు శ్రీపతి వెంకట కృష్ణ ప్రసాద్ (కృష్ణ) తెలిపారు. ఫిషరీస్ డిపార్ట్మెంట్లో వృత్తి ప్రారంభించి దర్శి ఒంగోలు సింగరాయ కొండలో పదవి విరమణ చేశాడు. అనంతరం బాప్తిసం పొంది దైవ సన్నిధిలో సేవ చేసుకుంటూ రాష్ట్ర దళిత సేవలో కీలకంగా పనిచేసి స్వచ్ఛంద సంస్థల అనేక మందికి సేవలు అందించాడు. అనంతరం కాలం చేశాడు.

కుటుంబ సభ్యులు భార్య లక్ష్మీరాజ్యం, కుమారులు శ్రీపతి భగవాన్ బాబు లేట్, శ్రీపతి వెంకట కృష్ణ ప్రసాద్ బాబు, కుమార్తె వేదవతి, అల్లుడు పి.వై రత్నం, కోడళ్ళు సమత, వివేకరాణి మనవళ్లు నిఖిల్, శ్రీ చరణ్ మనవరాలు, ప్రియాంక, ప్రవల్లిక, శ్రీమయి, వెన్నెల వందన, బంధువులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్ ఆయనతో ఉన్న అనుభవాలను నెమరవేసుకున్నారు. మంచి మనిషిని కోల్పోయామని విచారణ వ్యక్తం చేశారు. బుధవారం జరిగే ఆదరణ స్తుతికూడికకు అందరూ రావాలని బంధువులు విజ్ఞప్తి చేశారు.

## మత్స్యకారుల జీవనోపాధికి పెద్దపీట

### – మత్స్యకారులతో ముఖా ముఖిలో కేంద్ర మత్స్యశాఖామంత్రి పర్షోత్తం రూపాల




కొత్తపట్నం, మేజర్‌న్యూస్: తమిళనాడు జాలర్ల నుంచి ఏ.పీ జాలర్లకు ఎదురవుతున్న సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటానని కేంద్ర మత్స్యశాఖ మంత్రి పర్షోత్తం రూపాల చెప్పారు. సాగర్ పరిక్రమ కార్యక్రమంలో భాగంగా సోమవారం రాత్రి ఆయన కొత్తపట్నం మండలం పల్లిపాలెంలో మత్స్యకారులతో ముఖాముఖి నిర్వహించారు. తమిళనాడు నుంచి వస్తున్న జాలర్ల వలన తమకు తీవ్ర నష్టం కలుగుతుందని, మత్స్య సంపద కూడా తగ్గిపోతోందని ఈ సందర్భంగా స్థానిక మత్స్యకారులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై ఆయన స్పందిస్తూ తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని చెప్పారు. సాగరమిత్ర నియామకాలలో తమ సామాజిక వర్గానికి చెందిన యువతకే అవకాశం కల్పించాలని, కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా ప్రస్తుతం ఇస్తున్న లక్ష అరవై వేల రూపాయల రుణ సహాయాన్ని మూడు లక్షల రూపాయలకు పెంచాలని స్థానికులు ఈ సందర్భంగా మంత్రిని కోరారు. మత్స్యకారుల పడవలకు డీజిల్ పై రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది రూపాయల సబ్సిడీ ఇస్తున్నదని, కేంద్ర ప్రభుత్వం కూడా ఇదేవిధంగా సబ్సిడీ ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. వేట నిషేధ కాలంలో మాత్రమే తమకు జీవనోపాధి కోసం ప్రత్యేక భృతి ఇస్తున్నారని, తుఫాను సమయాలలో కూడా వారం నుంచి పది రోజులపాటు వేటకు వెళ్లే పరిస్థితి లేనందున ఆ రోజులలో కూడా తమకు జీవన ఉపాధి కోసం భ్రుతి కల్పించాలని వారు కోరారు. పడవ, ఇంజిన్, వలను ఒక యూనిట్ గా కలిపి సబ్సిడీ పై అందిస్తున్నారని, కానీ వలలు, ఇంజిన్ల జీవిత కాలం తక్కువగా ఉన్నందున వీటిని వేరువేరుగా సబ్సిడీతో అందిస్తే మత్స్యకారులకు ఉపయోగకరంగా ఉంటుందని స్థానికులు చెప్పగా మంత్రి సానుకూలంగా స్పందించారు. మత్స్యకారుల సమస్యలు తెలుసుకోవడానికే తాను పర్యటిస్తున్నా నని, నూతన సంవత్సర వేడుకలను ఢిల్లీలో ఉండి జరుపుకునే అవకాశం ఉన్నప్పటికీ మత్స్యకారుల మధ్య ఉండి వారి సమస్యలు తెలుసుకోవాలన్న ఆలోచనతోనే క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నానని ఈ సందర్భంగా మంత్రి ప్రకటించారు. అనంతరం నూతన సంవత్సరం కేక్ ను మంత్రి కట్ చేశారు. స్థానిక లబ్ధిదారులకు కిసాన్ క్రెడిట్ కార్డులు పంపిణీ చేశారు. సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను కేంద్రమంత్రి వీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి వెంట ఎంపీ బీద. మస్తాన్ రావు, జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులు, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ ఏ.చంద్రశేఖర్ రెడ్డి, ఒంగోలు ఆర్డిఓ విశ్వేశ్వరరావు, రాష్ట్ర మత్స్య కార్పోరేషన్ డైరెక్టర్ వాయల సుమతి, జిల్లా బిజెపి అధ్యక్షులు పివి శివారెడ్డి, మండల అధ్యక్షులు నాడారు సుబ్రహ్మణ్యం, ఒంగోలు అసెంబ్లీ ఇన్చార్జి యోగయ్య యాదవ్, ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జి సెగ్గం శ్రీనివాసరావు, జిల్లా యువ మోర్చా అధ్యక్షులు పి. దామోదరం, ఒంగోలు అధికార ప్రతినిధి బి. ఆంజనేయులు, బాపట్ల ఇంచార్జ్ పివి కృష్ణారావు, ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, సర్పంచ్ విశ్వనాధపల్లి ఆనందరావు, ఎంపీడీవో పి. సుజాత, తహసిల్దార్ బి. రమణ రావు, జడ్పిటిసి సైకం శారద, మత్స్య శాఖ జెడి చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వై.సి.పి.ని ప్రజలు నామ రూపాలు లేకుండా చేస్తారు





దర్శి, మేజర్‌న్యూస్: జగన్ మోహన్ రెడ్డి పాలనపై అన్ని వర్గాల ప్రజలు విసుగు చెందరని, వై.సి.పిని నామ రూపాలు లేకుండా చేయటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి పత్తిపాటి పుల్లా రావు అన్నారు. దర్శిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు, మాట్లాడుతూ ఈ నెల 5న కనిగిరి నియోజకవర్గంలో టిడిపి జాతీయఅధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నవశకం నాంది బహిరంగ సభ కలదని, రాష్ట్ర వ్యాప్తంగా 25 పార్లమెంట్ నియోజకవర్గాల జరుగనున్న సభల్లో మొదటి సభ ప్రకాశం జిల్లా కనిగిరిలో జరుగుతుందన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనపై ప్రజలు విసుగుచెందారని, అన్ని వర్గాల ప్రజలలో ఆయన ఆదరణ కోల్పోయారని, జాతీయ రాజకీయాలలో కీలక పాత్ర పోషించే

### చంద్రబాబు సభకు భారీగా తరలి రావాలి: పత్తిపాటి

చంద్రబాబుని అక్రమకేసులో జైలులో నిర్భంధించారని, జగన్మోహన్ రెడ్డిని వైసీపీ పార్టీని నామ రూపాయలు లేకుండా చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, వైసీపీలో ఉన్న వారు కూడా అభద్రతా భావంతో ఉన్నారనిఅన్నారు. యువతకు ఉద్యోగం, ఉపాధి లేకుండా చేశారని, నారా లోకేష్ యువగళం పాదయాత్రతో ప్రజలలో ఒక నమ్మకం, విశ్వాసం వచ్చిందని, ఎటువంటి హామీలను అమలు చేయగలమో అటువంటి హామీలనే యువగళం పాదయాత్రలో ఇచ్చారని, రాష్ట్రంలో రాబోయేది తెలుగుదేశం, జనసేన ప్రభుత్వమేనని పేర్కొన్నారు, కనిగిరిలో జరుగబోయే సభకు దర్శి నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు నూకసాని బాలాజీ, మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు పాదయాత్రలో జగన్ ఇచ్చిన హామీలు ను నెరవేర్చలేదని, ప్రజలకు అబద్దాలు చెప్పి అధికారంలోకి రావాలని ప్రయత్నాలు చేస్తున్నారని జగన్ నమ్మే స్థితిలో ప్రజలు లేరని అన్నారు. దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, గోరంట్ల రవికుమార్, దర్శి, దొనకొండ, కురిచేడు, ముండ్లమూరు, తాళ్లూరు మండల పార్టీ అధ్యక్షులు చిట్టె వెంకటేశ్వర్లు, నాగులపాటి శివకోటేశ్వరరావు, పిడతల నెమిలయ్య, కూరపాటి శ్రీను, బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, దర్శి పట్టణ పార్టీ అధ్యక్షులు యాదరి వాసు, అనుబంధ సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

## వైఎస్సార్ భీమా తక్షణ సాయం 10వేలు అందజేత



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల శివారు లోని పల్లికొన గ్రామ సచివాలయ పరిధిలో కొమ్ము రాముడు గుండె పోటు తో మంగళవారం మరణించారు,విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న గ్రామ సర్పంచ్ బొల్లేదు రాజమ్మ ప్రతాప్ మృతునికి వైఎస్సార్ భీమా అర్హత ఉండటం వలన మట్టిఖర్చుల నిమిత్తం తక్షణ సహాయం కింద రూ10 వేలను,మృతుని కుటుంబానికి గ్రామ సర్పంచ్ బొల్లేదు రాజమ్మ ప్రతాప్ అందజేశారు.మృతుని బంధువులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఎంపీటీసీ దున్న తిరుపతి బాబు,కన్వీనర్ నూతక్కి జస్వంత్ రాజ్ పాల్గొని తక్షణ సహాయం అందించారు.

## శబరిమల బయలుదేరిన అయ్యప్పస్వాములు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్ పురం పట్టణానికి చెందిన పలువురు అయ్యప్పస్వామి దీక్ష మాలధారణ ధరించిన స్వాములు మంగళవారం ఉదయం గురుస్వామి మన్నేపల్లి రవికుమార్ అధ్వర్యంలో శబరిమల బయలుదేరి వెళ్ళారు. ఈ సందర్భంగా ఉదయం హెూమపూజలు నిర్వహించిన అనంతరం మాలధారణ స్వాములకు అర్చకులు మంత్రోచ్చరణలతో ఇరుముడి కట్టారు. శబరిమల బయలుదేరి వెళ్లినవారిలో మన్నేపల్లి రవికుమార్, తిరుమలశెట్టి కిరణ్, మారెళ్ళ రవి, యం.ప్రసాద్, పవన్ తదితర స్వాములు ఉన్నారు. అయ్యప్పస్వామి మాలధారణ స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పలువురు కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర ప్రత్యేక ప్రార్థనలు

బల్లికురవ, మేజర్‌న్యూస్: గత కాలమంతా దేవుడు మనలను ప్రత్యేక విధంగా దీవించి కాచి కాపాడారని, అందుకు సాక్ష్యమే నేడు నూతన సంవత్సరంలో అడుగేడుతున్నామని తెలుగు బాప్టిస్ట్ చర్చి నందు చర్చి పాస్టర్ అనంతరపు అక్కయ్య తెలిపారు. నూతన సంవత్సర దినోత్సవం పురస్కరించుకొని సోమవారం సంతమాగులూరు మండలం గురిజాపల్లి గ్రామంలో తెలుగు బాప్టిస్ట్ చర్చి నందు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు చిరు గురి పెదకొండయ్య, కుటుంబరావు, కోటేశ్వరరావు, ఏసుబాబు, దేవ సహాయం సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కదిరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నాయకులు కదిరి బాబురావు ను సోమవారం రాత్రి హైదరాబాద్‌లోని ఆయన నివాస గృహంలో సీఎస్ పురం మండలానికి చెందిన పలువురు నాయకులు కలిసి కదిరి బాబురావుకు పూలబొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపిటిసి పాలుగుళ్ళ మల్లిఖార్జునరెడ్డి, సిద్దు వెంకటరెడ్డి, బత్తుల రమణయ్య తులాబందుల శ్రీను, కటకం సత్యనారాయణ,శ్రీరామ్ శ్రీనివాసులు, పాలిశెట్టి సత్యం,తులాబందుల రవీంద్ర, టి.నాయుడు, బసివి శేఖర్, జక్కా నరసయ్య, చోడా రవి చంద్రారెడ్డి, వెంకటేశ్వర్లు, సతీష్ రెడ్డి, సిద్దు వెంకటేశ్వర్లు, శివారెడ్డి, కృష్ణారెడ్డి, జి.రంగారెడ్డి, తిరుపతి రెడ్డి, తదితరులు, పాల్గొన్నారు.

# 5న జరిగే చంద్రబాబు సభను జయప్రదం చేయాలి



టంగుటూరు, మేజర్‌న్యూస్: ఈనెల 5న కనిగిరిలో జరిగే టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు సభను మండలంలోని అన్ని గ్రామాల నాయకులు కార్య కర్తలు జయప్రదం చేయాలని మండల టిడిపి అధ్య క్షులు కే.విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్ మండల టిడిపి కార్యకర్తలకు పిలుపుని చ్చారు. టంగుటూరులోని టిడిపి కార్యాలయం వద్ద మంగళవారం మండల టిడిపి అధ్యక్షులు కే.విజయ్ కుమార్ అధ్యక్షున మండల టిడిపి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న మూడు నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో కనిగిరిలో జరిగే చంద్రబాబు సభను మండల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. అలాగే మండలంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం పూర్తిచే యాలని తెలిపారు. రానున్నది టిడిపి ప్రభుత్వ కనుక ప్రతి కార్యకర్త ఇప్పటినుండే పార్టీ విజయానికి కష్టపడి పని చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ చదవడం చంద్రశేఖర్ టిడిపి కార్యకర్తలకు పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, ధర్నాసి బ్రహ్మానందం, నాయకులు నాగ శ్రీను, కసుకుర్తి భాస్కర్, పరిమి నాగేశ్వరరావు, సురేష్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి చేయూత అభినందనీయం: ఎంఈవో కొండారెడ్డి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని యంఇఓ ఆర్.కొండారెడ్డి అన్నారు.మండలంలోని చెన్నపునాయునిపల్లె గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలు గ్రామానికి చెందిన తూనికల కొలతల డైరెక్టరుగా పనిచేసిన విశ్రాంత కర్ణాటకరాష్ట్ర ఉద్యోగి చిట్టిబోయిన పెద్దమౌలాలి బహూకరించిన బ్లూస్టార్ కూలింగ్ వాటర్ ఫ్రిజ్ ను మంగళవారం మండల విద్యాశాఖ అధికారి ఆర్.కొండారెడ్డి ప్రారంభించి పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల సంక్షేమానికి సహకారం అందిస్తున్న రిటైర్డ్ అధికారి చిట్టిబోయిన పెద్దమౌలాలికి విద్యాశాఖ తరపున ప్రత్యేక అభినందన కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సమాజసేవలలో దాతృత్వం అభినందనీ యమని అదేవిధ ంగా గ్రామాభివృద్ధి విద్యాభివృద్ధికి ఆర్థికంగా స్థిరపడిన ప్రతిఒక్కరూ చేయూతనివ్వాలని అన్నారు. ఈ కార్యక్రమం లో యంఇఓలు కొండారెడ్డి, జి. సంజీవి(పి.సి. పల్లె),ఆర్. శ్రీనివాసులు(పి.సి.పల్లె), ప్రధానోపాధ్యాయుడు చాంద్ బాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలిపిన నాగేశ్వరరావు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీల సమ్మె కొనసాగుతున్న విషయం తెలిసిందే. కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం శిబిరానికి వెళ్లి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయి, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లోనూ చంద్రబాబునాయుడు అంగన్వాడీలకు రెం డు సార్లు జీతాలు పెంచారని గుర్తు చేశారు. ఆశలు చూపి, వారి చేత ఓట్లు వేయించుకున్న జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక లక్షలాది అక్కచెల్లెమ్మలను మోసం చేశారని విమర్శించారు. రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో అంగన్వాడీలకు సంబంధించిన అన్ని సమస్యలను చంద్రబాబు నాయుడు పరిష్కరిస్తారని తెలిపారు. ఎలాంటి షరతులు విధించకుండానే,మినీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సూపర్ సిక్స్ పథకాలను ప్రతి మహిళ కుటుంబా నికి అందజేస్తారని వివరించారు. మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు అంచుపోగు వాసు, ఎంపీటీసీ దార్ల.యలమందమ్మ, క్లస్టర్ ఇంచార్జులు బెల్లం కృష్ణమోహన్, శ్రీనివాసులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి



కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా క్రీడల ప్రోత్సాహం కోసం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కనిగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న వాలీబాల్ పోటీలను పిడిసిసి బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, జడ్పిటీసి సభ్యులు మడతల కస్తూరిరెడ్డి సందర్శించారు. విద్యార్థులతో కొద్ది సేపు ఆట ఆడి ఉత్సాహ పరిచారు.ఈ సంధర్భంగా మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. గెలుపు ఓటమిని సమానంగా భావించి క్రీడా స్ఫూర్తితో ఆటలలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీహరి రెడ్డి, దాదిరెడ్డి మాలకొండ రెడ్డి, మిట్ట రమేష్ రెడ్డి, రాజేంద్ర, పీఈటీ హజరత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రతి పౌరుడు ఓటు విలువను తెలుసుకోవాలి: తహశీల్దార్ వెంకటేశ్వరరావు




భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వెల్లటూరు పుర వీధుల్లో ఓటు విలువను తెలియజేస్తూ ఎమ్మార్వో ఆధ్వర్యంలో భారి ర్యాలీ నిర్వహించారు.విద్యార్థులు ఓటు యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తు ఓటు అమ్ముకోవద్దు కష్టాలను కొని తెచ్చుకోవద్దు అంటూ ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం అనే నినాదాలు చేస్తూ విద్యార్థులతో పాఠశాల ప్రధానోపాధ్యాయుని కే.అరుణకుమారి పర్యవేక్షణలో ర్యాలీని ఎమ్మార్వో మంగళవారం ప్రారంభించారు.ర్యాలీ అనంతరం విద్యార్థులకు జరిగిన సభలో ఎమ్మార్వో మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను ప్రతి పౌరుడు విధిగా పాటించాలని పేర్కొన్నారు. ఓటర్లు ప్రలోభాలకు లొంగక నిబద్ధత గల నాయకులను ఎన్నుకొనడం ద్వారానే దేశ ప్రగతి సమాజ వికాసం సాధ్యమవుతుందని తెలియజేశారు. ఈ సందేశాన్ని ప్రతి విద్యార్థి వారి తల్లిదండ్రులకు చేరవేయాలని ఆయన కోరారు. ఓటు హక్కు గల ప్రతి పౌరుడు ఓటింగ్ లో పాల్గొని 100 శాతం ఓటింగ్ జరుగునట్లు కృషిచేయనున్నట్లు పేర్కొన్నారు.సభలో పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థి ఏ.మోహన కృష్ణ రూపొందించిన వర్కింగ్ మోడల్ ఈవీఎం పనితీరును పరీక్షించి విద్యార్థి సృజనాత్మకతను అభినందిం చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ క్రమశిక్షణ రుజువర్తన ఆయుధాలుగా విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు రూపొందాల్సిన అవసరం ఉందన్నారు.అందుకే ఇటీవల పాఠశాలలో మోడల్ పార్లమెంట్ ఎన్నికలను నిర్వహిం చామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు గుర్రం మురళి కే.శివరామ కృష్ణ,కు టుంబరావు, రెడ్డి సుధాకర్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కారు, బైక్ ఢీ

- సైకిల్ షాప్ అన్వర్ మృతి, మరొకరికి గాయాలు





బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని మోక్షగుండం వద్ద అమరావతి టు అనంతపూర్ జాతీయ రహదారిపై వెళుతున్న బేస్తవారిపేట చెందిన షేక్ అన్వర్ బాషా సైకిల్ షాప్ (మీసేవ ) మెరుగైన వైద్యం కోసం నరసరావుపేట తీసుకెళుతుండగా మార్గమధ్యంలో మృతి చెందారు మరొక వ్యక్తి డి.శ్రీనివాసులు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. స్థానిక ఎస్ఐ నరసింహారావు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేశారు.

## వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ



కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం పెంచిన వైఎస్సార్ పెన్షన్ కానుక 3 వేలు ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ చేతుల మీదుగా స్థానిక మున్సిపల్ కార్యాలయం,ఎంపిడిఓ కార్యాలయాల్లో మంగళవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, యంపిపి దంతులూరి ప్రకాశం అధ్యక్షతన వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 2 వేలు ఉన్న పెన్షన్ ను విడతల వారీగా 3 వేలకు పెంచి హామీని నెరవేర్చడం జరిగిందన్నారు. నవరత్నాల ద్వారా అన్ని వర్గాల పేదలకు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు.వచ్చే ఎన్నికల్లో వైసీపిని ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పులి శాంతి ,రాష్ట్ర మహిళా కార్యదర్శి, కౌన్సిలర్ తమ్మనేని సుజాత కమీషనర్ డివిఎస్ నారాయణరావు, ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజు, కోఆప్షన్ చింతం శ్రీను ,వైసీపి నాయకులు రామనబోయిన శ్రీనివాస్, మూలే మాలకొండారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు సంగు సుబ్బారెడ్డి, పి.దీప, ఎస్.రంగనాయకులు రెడ్డి, దేవకీ వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ జెబివి మల్లిఖార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పారిశుద్ధ్యపనులు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కామేపల్లివారిపాలెం గ్రామ పంచాయితీ లో గత రెండురోజులుగా వివిధ కూడలిలో శానిటేషన్ పనులు ముమ్మరంగా జరుగుచున్నాయి. సర్పంచ్ జాగర్లమూడి గౌతమి ఆధ్వర్యంలో జరుగుచున్న శానిటేషన్ పనులను మంగళవారం యుఓఆర్డి జి.రామకృష్ణ పరిశీలించారు.

## ఎనిమిదవ రోజుకు చేరిన మున్సిపల్ కార్మికుల సమ్మె

అద్దంకి, మేజర్‌న్యూస్: మున్సిపల్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలంటూ పురపాలక సంఘ కార్యాలయం వద్ద జరుగుతున్న నిరసన దీక్షలు మంగళవారం 8వ రోజుకు చేరాయి. మంగళవారం జరిగిన ఈ దీక్ష



కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు వీదుల వెంబడి తిరుగుతూ బిక్షాటన చేశారు. మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మెకు కాంగ్రెస్ నాయకులు కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం సంఘీభావం తెలిపారు. సమాన పనికి సమాన వేతనం, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయడం, వర్కర్స్ అందరికీ ప్రభుత్వ పథకాలు వర్తించేలా చూడాలని, పట్టణ విస్తరణమేర కార్మికుల సంఖ్య పెంచాలని వారు డిమాండ్ చేశారు..

## జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత వైద్య సేవలు

మద్రిపూడి,మేజర్‌న్యూస్ : మండలంలోని కూచిపూడి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత వైద్య



సేవల కార్యక్రమాలను నిర్వహించారు. శిభిరం ఏర్పాటు చేసి కంటి పరీక్షలు, జనరల్ వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ ఎన్.సుదీప, వైద్యాధికారి డాక్టర్ వీరబాబు, స్పెషలిస్టు డాక్టర్లు విజయేంద్ర, రోహిణిరెడ్డి, జి.నరేష్, సూపరిండెంట్ సయ్యద్ షుకూర్, పంచాయతీ కార్యదర్శి వి.గాయత్రి, మాచేపల్లి హనుమంతరావు, సచివాలయం సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య పరీక్షలు

చీరాల, మేజర్ న్యూస్: సర్వేంద్రియానం నయనం అనే నానుడిని అనుసరించి ఏకేసీ మరియు పీకే జూనియర్ కళాశాల నిర్వాహకులు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు.



స్థానిక కొత్తపేట పంచాయితీ పరిధిలోని ఏకేపీ అండ్ పీకే జూనియర్ కలాశాలలో మంగళవారం కారంచేడు ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వారిచే ఉచిత కంటి వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఎల్వీ ప్రసాద్ కంటి హాస్పటల్ వైద్య సిబ్బంది పలువురికి ఉచితంగా కంటి వైద్య పరీక్షలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా కళ్ళజోళ్ళు త్వరలో పంపిణీ చేస్తామన్నారు. అదే విధంగా ఆపరేషన్ అవసరమైన వారికి త్వరలోనే కంటి ఆపరేషన్లు చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ కరస్పాండెంట్ మురలీకృష్ణ, ప్రిన్సిపాల్ ఎస్ శైలజవాణి తదితరులు పాల్గొన్నారు.

## ఫిష్ డైయింగ్ యూనిట్ ప్రారంభం

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి చేతుల మీదుగా ఫిష్ డయింగ్ యూనిట్ ప్రారంభోత్సవం నిర్వహించారు. మండలంలోని వాడరేవులు మంగళవారం కరణం బలరాం చేతుల మీదుగా ఫిష్



డైయింగ్ యూనిట్ ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరణం బలరాం ఫిష్ డైయింగ్ యూనిట్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలతో అందరికీ అందుబాటులో ఉండే విధంగా వ్యాపారం కొనసాగించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జంజనం శ్రీనివాస రావు, బొనిగల జైసన్‌బాబు, అక్కల శ్రీనివాసరెడ్డి, మచ్చ సువార్త, చావలి వాసు, నర్రా బ్రహ్మయ్య, పంచాయతీ రాజ్ సెక్రటరీ తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## దున్నపోతుకు వినతిపత్రం ఇచ్చిన అంగన్వాడీలు

పొదిలి,మేజర్‌న్యూస్ :



అంగన్వాడీ కార్యకర్తలు గత 22 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ, ప్రభుత్వం పట్టించుకోవటం లేదు. దీంతో అంగన్వాడీ కార్యకర్తలు రోజుకో విధంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. మంగళవారం దున్నపోతుకు వినతిపత్రం ఇచ్చారు. పొదిలి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిరసన శిభిరం వద్ద దున్నపోతుకు సమస్యలతో కూడిన అర్జీని ఇచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లను నెరవేర్చాలని వారు కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అంగన్వాడి నిరసన దీక్షలు

### సంఘీభావం తెలిపిన కాంగ్రెస్ నాయకులు

అద్దంకి, మేజర్ న్యూస్: తమ సమస్యలు పరిష్కరించాలంటూ అంగన్వాడి కార్యకర్తలు తహసిల్దార్ కార్యాలయం వద్ద చేస్తున్న నిరసన దీక్షలు 22వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్న అంగన్వాడీ కార్యకర్తల శాపనార్థాలు రాష్ట్ర ప్రభుత్వానికి తప్పక తగులుతాయి అన్నారు. అంగన్వాడీలకు పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీలను తక్షణం ప్రభుత్వం నెరవేర్చాలంటూ నినాదాలు చేశారు. మంగళవారం జరిగిన సమ్మెకు కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపింది. కేంద్ర మాజీ మంత్రి జేడి శీలం మాట్లాడుతూ అంగన్వాడీలు ఎదుర్కొంటున్న న్యాయమైన కోరికలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. మహిళలు చేపట్టిన ఉద్యమానికి తమ సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. తమ సమస్యల పరిష్కారం కాకుంటే



ఈ నెల మూడో తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపేందుకు సిద్ధపడుతున్నట్లు అంగన్వాడీ సంఘ నాయకురాలు తెలియజేశారు. సంఘీభావం తెలిపిన వారిలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ చెన్నుపల్లి వెంకటేశ్వర్లు, కోరే సురేంద్రనాథ్, యర్రమోతు నాగయ్య, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## పర్షోత్తమ రూపాలకు ఘన స్వాగతం

చీరాల రూరల్, మేజర్ న్యూస్: శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి కేంద్ర మత్స్య శాఖ మంత్రి పర్షోత్తమ రూపాలకు ఘన స్వాగతం పలికారు. సాగర పరాక్రమ్ లో భాగంగా మంగళవారం వాడరేవును సందర్శించిన పర్షోత్తమ



రూపాలకు కరణం బలరాం కృష్ణమూర్తి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కరణం బలరాం పర్షోత్తమ రూపాలను గజ మాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షుడు మోపిదేవి వెంకటరమణ, రాజ్యసభ సభ్యుడు బీదా మస్తాన్ రావు, జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాష, ఆర్‌డివో బి సరోజిని, అర్బన్ ఫైనాన్సు డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ ఛైర్మన్ బొనిగల జైసన్‌బాబు, మండల పార్టీ అధ్యక్షుడు ఆసాది అంకాలరెడ్డి, మాజి సర్పంచ్ ఎరిపిల్లి రమణ, మచ్చ సువార్త, అక్కల శ్రీనివాసరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## విభజన హామీలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధం

### కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం

అద్దంకి, మేజర్ న్యూస్: రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని కేంద్ర మాజీ మంత్రి జేడి శీలం అన్నారు. స్థానిక ఆర్ అండ్ బింగ్లా నందు మంగళవారం మధ్యాహ్నం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన కర్ణాటక, తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేజికించుకున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ లోనూ తిరిగి పార్టీ బలోపేతానికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు రాష్ట్రంలో మూడు వారాల



ప్రణాళికను సిద్ధం చేస్తున్నామన్నారు. నియోజకవర్గాల వారీగా సమన్వయ కమిటీలతో మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని, రాహుల్ గాంధీ చేపట్టిన జొడో యాత్ర ద్వారా దేశ ప్రజలు తిరిగి కాంగ్రెస్ ఆదరించేందుకు సిద్ధపడుతున్నారన్నారు. మన రాష్ట్రంలోని తెదేపా, వైసిపి, జనసేన పార్టీలు భాజాపాకు రాష్ట్రంలోని ప్రకృతి సహజ వనరుల్ని అధికార పార్టీ నాయకులు కొల్లగొడుతున్నారని విమర్శించారు. దెబ్బతిన్న గుండ్లకమ్మ జలాశయం గేట్లు తిరిగి ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం విమర్శించారు. అసంపూర్తిగా ఉన్న పోలవరం తో పాటు అన్ని విభజన హామీలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సోదరి షర్మిల తో పాటు అనేకమంది రాజకీయ నాయకులు పార్టీలో చేరెందుకు అవకాశం ఉందన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరే సురేంద్రనాథ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మౌర్యా శీలం, చెన్నుపల్లి వెంకటేశ్వర్లు, నాగయ్య, సుబ్రహ్మణ్యం, తదితరులున్నారు.

## ఘనంగా సరస్వతమ్మ జయంతి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఐటీఐ వ్యవస్థాపకులు కీర్తిశేషులు మద్దికట్ల రంగన్న సతీమణి కీర్తిశేషురాలు మద్దికట్ల సరస్వతమ్మ జయంతి సందర్భంగా వారి కుమారుడు వెంకటేశ్వర ఐటీఐ కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ మద్దికట్ల దివాకర్ తమ కాలేజీ నందు విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మద్దికట్ల దివాకర్ మాట్లాడుతూ గిద్దలూరు పట్టణంలో 1982వ సంవత్సరంలో ఈ



ఐటీఐ కాలేజీ స్థాపించుటకు తమ తండ్రితో కలిసి తమ తల్లి కూడా సహకరించి, శ్రమించి, అనేకమంది విద్యార్థులు ఐటీఐ చదువుకొని వివిధ రంగాల్లో ఉద్యోగాలు పొందుకొనుటకు దోహదపడ్డారని వారి సేవలను కొనియాడారు. అనంతరం పాసైన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర ఐటీఐ డైరెక్టర్ మద్దికట్ల మాధవి, కరస్పాండెంట్ కం ప్రిన్సిపల్ మద్దికట్ల దివాకర్, కాలేజీ సిబ్బంది రామకృష్ణారెడ్డి, మున్నా తదితరులు పాల్గొన్నారు.

## దోగుపర్తి వెంకట సురేష్ అన్నదానం

చీరాల, మేజర్ న్యూస్: తన కుమార్తె యశశ్రీ కుసుమవల్లి పుట్టిన రోజు సందర్భంగా మాజి రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ దోగుపర్తి వెంకట సురేష్ వృద్ధులకు అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. స్థానిక దేశాయిపేట,



నీలకంఠాపురం, సత్రం మల్లేశ్వర రావు అనాథ వృద్ధాశ్రమాలలోని వృద్ధులకు దోగుపర్తి వెంకట సురేష్ మంగళవారం అన్నదాన కార్యక్రమంతో పాటు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భం గా రోటరీ క్లబ్ మాజి అధ్యక్షుడు పోలుదాసు రామకృష్ణ మాట్లాడుతూ పుట్టిన రోజు సందర్భంగా అనవసర ఖర్చులు పెట్టుకోకుండా నిరాశ్రయులకు కడుపు నింపడం ఆదర్శనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మామిడాల శ్రీనివాసరావు, చీరాల కృష్ణమూర్తి, సత్రం మల్లేశ్వరరావు, లేళ్ళ విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయులు మరణం తీరని లోటు

చీరాల, మేజర్ న్యూస్: బుర్ల ఆంజనేయులు మరణం ఆయన కుటుంబానికి తీరని లోటు అని నియోజకవర్గ టిడిపి ఇంచార్జి ఎంఎం కొండయ్య విచారం వ్యక్తం చేశారు. మండలంలోని దేవినూతల గ్రామం మాజి సర్పంచ్ అయిన బుర్ల



ఆంజనేయులు ఆకస్మికంగా మరణించిన విషయం తెలుసుకున్న ఎంఎం కొండయ్య మంగళవారం ఆంజనేయులు నివాస గృహానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్య ఆంజనేయులు పార్థీవ దేహానికి పూలమాల వేసి, ఘన నివాళి అర్పించారు. అనంతరం బుర్ల ఆంజనేయులు కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎం కొండయ్యతో పాటు నాయకులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షలో ప్రజా ప్రతినిధులు, అధికారులు



కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని ఎల్.కోట గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మండల అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎంపీపీ చెగిరెడ్డి తులసమ్మ ప్రారంభించారు. ఎంపీపీ తులశమ్మ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను అందించడం జరుగుతుందని తెలిపారు. ఎల్.కోట సర్పంచ్ మహబూబ్ బాషా మాట్లాడుతూ ఆపరేషన్లు అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ఉన్న ఆసుపత్రులలో ఉచితంగా ఆపరేషన్ చేయిస్తామన్నారు. ఈ అవకాశం గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చెగిరెడ్డి తులశమ్మ, సర్పంచ్ మహబూబ్ బాషా, మండల జెసిఎస్ కన్వీనర్ మున్నా (డిష్), వైఎస్ఆర్సిపి నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బందులు, వాలంటీర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు దుప్పట్లు పంపిణీ




బల్లికురవ, మేజర్‌న్యూస్: నూతన సంవత్సరం సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం జరిగింది. బల్లికురవ మండలం మల్లాయపాలెం గ్రామానికి చెందిన నేరేడుపల్లి రామయ్య సహకారంతో కోటప్పకొండ పై చలికి ఇబ్బంది పడుతున్న నిరుపేదలకు, బిక్షాటన చేసుకున్నటి వారికి నూలు దుప్పట్లను పంపిణీ చేయడం జరిగిందని ఆర్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు గాదె కోటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామయ్య కుటుంబ సభ్యులు, ఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్ఐకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన దాదా

కంభం, మేజర్‌న్యూస్: స్థానిక ఎస్ఐ పులి రాజేష్‌కు మంగళవారం తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ ముస్లిం మైనారిటీ సెల్ కార్య నిర్వాహ క కార్యదర్శి, కంభం పంచాయతీ 7వ వార్డు నెంబర్ అత్తర్ షేక్ హుస్సేన్ (దాదా) స్థానిక పోలీస్ స్టేషన్లో కలిసి పూలమాల వేసి, శాలువా కప్పి,ఘనంగా సత్కరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ పెన్షనర్లు లైఫ్ సర్టిఫికేట్‌లు అందజేయాలి

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి మండలంలోని ప్రభుత్వ పెన్షను తీసుకుంటున్న రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు మరియు ఫ్యామిలీ పెన్షనర్లు లైఫ్ సర్టిపికేట్లు ఒంగోలు సబ్ ట్రెజరీ కార్యాలయంలో జనవరి 1వ తేది నుంచి ఫిబ్రవరి 2 వ తేది లోపు ఇవ్వాల్సి ఉంటుందని చీమకుర్తి మండల పెన్షనర్ల సంఘం అద్యక్షులు మర్రి లక్ష్మీనారాయణ, జనరల్ సెక్రటరీ బండ్ల డేవిడ్ ఒక ప్రకటనలో తెలిపారు. లైఫ్ సర్టిఫికేట్స్ మీ దగ్గరలోని మీ సేవా కేంద్రాలల్లో చేయవచ్చునన్నారు. లైఫ్ సర్టిఫికేట్స్ తీసుకొనే వారు పి.పి.ఓ.నంబరు, ఆదర్ కార్డు నంబరు, బ్యాంక్ ఖాతా నంబరు, ఆదార్‌తో బ్యాంక్ ఖాతా అయిన సెల్ నంబరు తదితర వివరాలు తీసుకెళ్లాలని తెలిపారు.

## బలరాంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తికి నియోజకవర్గంలోని పలువురు నాయకులు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం కరణం బలరాంను నియోజకవర్గ నాయకులు, అన్ని శాఖల





అధికారులు మర్యాద పూర్వకంగా కలుసుకుని పుష్ప గుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కరణం బలరాంకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జిలు, కో ఆప్షన్ సభ్యులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు ఎంపీడీవో, రెవిన్యూ, పోలీస్. విద్యుత్ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# హనిమిరెడ్డిని కలిసిన పలు శాఖల అధికారులు







అద్దంకి, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జ్ పానెం హనిమిరెడ్డిని పలు శాఖల అధికారులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇంచార్జ్ హనిమిరెడ్డిని చీరాల డిఎస్పి ఎస్ ప్రసాదరావు, అద్దంకి సీఐ రమేష్ బాబు, ఎస్సై వెంకటేశ్వర్లు మంగళవారం ఉదయం పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అంద జేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా అద్దంకి నియోజకవర్గం లోని ఆయా మండలాల వెలుగు కార్యాలయ అధికారులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ వైయస్సార్ క్రాంతి పథకంలో జరుగు తున్న పలు సంక్షేమ కార్యక్రమాల గురించి చర్చించారు. ఆర్డబ్ల్యుఎస్ డీఈ వేణుగోపాల్ మరియు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పంపిణీ

అద్దంకి, మేజర్ న్యూస్: భవితా కేంద్రంలోని ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, అట్టలు పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది. సత్రం బడి ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇట్టా రామారావు అధ్యక్షత వహించారు. భవిత కేంద్రంలో విద్యార్థులు 30 మందికి ఉపాధ్యాయులు జగన్నాథం బాబురావు సహకారంతో వ్రాత అట్టలు, నోటు పుస్తకాలు, పెన్నులు మండల విద్యాశాఖ అధికారి బూదాటి సుధాకర్ రావు చేతుల మీదుగా అందజేశారు.



మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు భవిత కేంద్రం ఒక వరం లాంటిదని వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దాతలు అందిస్తున్న సహకారం మరువలేనిదని కొనియాడారు. ఉపాధ్యాయులు బాబురావు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు తోడ్పాటు అందించే విధంగా తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. అనంతరం అంబటి పూడి పాఠశాలలో పనిచేస్తున్న పోలిరెడ్డి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్టీ ఉపాధ్యాయులు కొంగల శ్రీనివాస్ పాలపర్తి యోనా సాంబశివరావు ఆయా లక్ష్మీ తదితరులున్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన హనిమిరెడ్డి



అద్దంకి, మేజర్‌న్యూస్: పలువురు మృతుల కుటుంబ సభ్యులను నియోజకవర్గ ఇన్చార్జ్ పానెం హనిమిరెడ్డి మంగళవారం వారి నివాసాలకు వెళ్లి పరామర్శించారు. పట్టణం లోని చిన్నగానుగుపాలెం కు చెందిన రిటైర్డ్ ఏఎస్ఐ గోచిపాతల ఐజాక్ ప్రభాకర్ మృతి చెందగా విషయం తెలుసుకున్న హనిమిరెడ్డి మృతుడు ప్రభాకర్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనారోగ్య కారణంగా చనిపోయిన ఎన్టీఆర్ కాలనీకి చెందిన గుంజి అచ్చమ్మ, 19వ వార్డుకు చెందిన షేక్ అమినాబి ల కుటుంబ సభ్యులను పరామర్శిచారు. ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆయన వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు పార్టీ అనుబంధ విభాగాల నేతలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యసేవలు భేష్

తాళ్లూరు, మేజర్‌న్యూస్: ఆరోగ్య సిబ్బంది సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి, ఫ్యామిలీ డాక్టర్ సేవలు ప్రతి ఒక్కరికి అందేలా తగిన సూచనలు చెయ్యాలని వైద్యాధికారి షేక్ ఖాదర్ మస్తాన్ బి అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశ, ఆరోగ్య కార్యకర్తల



సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సక్రమంగా సేవలు అందిస్తూ మందులు అందిస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బందిని సీనియర్ సిటిజన్ కంచర్ల పిచ్చమ్మ కుటుంబ సభ్యులు అభినందించారు. వారి సేవలను అభినందిస్తూ ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది, 104 సిబ్బందికి 56 మందికి స్వీట్ బాక్స్‌లను కంచర్ల పిచ్చమ్మ కుటుంబ సభ్యులు అందించారు. ఉత్తమ సేవలు అందిస్తే గుర్తింపు సక్రంగా వస్తుందని అందరూ ఆయా గ్రామాలలో ఉత్తమ సేవలు అందించి సీనియర్ సిటిజన్స్ దీవేనలను పొందాలని, అందుకు కంచర్ల పిచ్చమ్మకు అందిస్తున్న సేవలు ఆదర్శంగా తీసుకోవాలని వైద్యాధికారి సూచించారు. గత నాలుగేళ్లుగా ఉత్తమ సేవలు అందిస్తున్న వైద్య సిబ్బందికి నూతన సంవత్సరం సందర్భంగా స్వీట్స్ అందిస్తున్నట్లు కంచర్ల పిచ్చమ్మ కుమారుడు ఎబీసీ హైస్కూల్ డైరెక్టర్ కె.కాలేషాబాబు తెలిపారు.

## కొనసాగుతున్న అంగన్‌వాడీల ఆందోళన



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అంగనవాడి సమ్మెలో భాగంగా మంగళవారం వెలిగండ్ల అంగన్వాడి ప్రాజెక్టు కార్యాలయం నందు 22వ రోజు అంగనవాడి సమస్యల మీద ప్రభుత్వము దిగిరాక పోవడంతో డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రం దున్నపోతుకు ఇవ్వటం జరిగినది. ప్రభుత్వము ఇప్పటికైనా దిగివచ్చి అంగనవాడి సమస్యలు పరిష్కరిస్తారని ప్రాజెక్టు యూనియన్ నాయకురాలు తాతపూడి ప్రమీల అన్నారు. అనంతరం మండల ఆశా వర్కర్స్, మండల తెలుగుదేశం పార్టీ బృందంఅంగన్వాడీల శిబిరానికి వచ్చి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ సమ్మెలో టిడిపి నియోజకవర్గ సీనియర్ నాయకుడు దొడ్డ చిన్న వెంకట సుబ్బారెడ్డి పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడి సమస్యల మీద గత తెలుగుదేశం ప్రభుత్వం మూడుసార్లు వేతనాలు పెంచిందని, ఇప్పుడున్నటువంటి ధరలు కనుగుణంగా జీతాలు పెంచాలని సమ్మె బాట పట్టవలసి వచ్చిందని, ఇలాంటి దౌర్భాగ్య స్థితి గత ప్రభుత్వంలో లేదని ఇప్పుడున్న ప్రభుత్వం ఇలా ప్రవర్తిస్తుందని, ఇలాంటి సమస్యలు మరలా రాకుండా ఉండాలంటే రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిని, కనిగిరి నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని గెలిపించాలని తెలుగుదేశం వచ్చిన వెంటనే అంగన్వాడీలకి న్యాయమైన డిమాండ్స్‌ను పరిష్కరిస్తారని వారన్నారు. అనంతరం మండల టిడిపి పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ 22 రోజులు సమ్మె జరుగుతున్న ప్రభుత్వము పట్టించుకోకుండా ఇంత దౌర్భాగ్యస్థితి గతంలో లేదని ఇప్పుడు చూస్తున్నామని అలాంటి పని మంచి పద్ధతి కాదని అంగన్వాడీ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్‌తోపాటు జిల్లా సిఐటియు నాయకులు రాయల మాలకొండయ్య, తెలుగుదేశం బృంద నాయకులు ఇంద్ర గోపాల్ రెడ్డి, సలోమి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తలకు అండగా ఉంటా

### - రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి హనిమి రెడ్డి ఘన నివాళి

బల్లికురవ, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ గ్రామాలలోని సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పానెం హానిమిరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెలమవారిపాలెం పంచాయతీ పరిధిలోని పెద్ద జమ్మలమడక గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా



ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.హానీమిరెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు మేలు చేయాలని సంకల్పంతో పార్టీలతో సంబంధం లేకుండా కొన్ని లక్షల కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చానని వ్యవసాయ కుటుంబ కష్టాలు తెలిసిన వ్యక్తిగా వారి కష్టాలు దూరం చేయాలని సంకల్పంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో రాజకీయాలకు వచ్చానని అన్నారు. రానున్న ఎన్నికల్లో అద్దంకి నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు కార్యకర్తలంతా కలిసి తనకి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్ భరోసా పింఛన్ పేదలకు వరం

### - యంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలో రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న వైయస్ఆర్ భరోసా పింఛన్లు పేదప్రజలకు దేవుడిచ్చిన వరం అని మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండలంలోని



చెన్నపునాయునిపల్లె సచివాలయం పరిధిలో వై వైఎస్ఆర్ పింఛన్లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యంపిపి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమానికి పెద్దపీట వేసి అర్హత కలిగిన ప్రతికుటుంబానికి సంక్షేమ పథకాలు మంజూరు చేసి అందిస్తున్నారని అదేవిధంగా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి దక్కుతుందని అందులో భాగంగా పింఛన్లను మూడువేలు చేసి లబ్ధిదారులకు అందిస్తున్నారని నియోజకవర్గంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదనయాదవ్ ప్రత్యేకనిధులు మంజూరు చేసి ఆదర్శంగా అభివృద్ధిచేస్తూ కులమతవర్గాలకు అతీతంగా ప్రతిఒక్కరికి సంక్షేమం అందిస్తున్నారని ప్రజలు అభివృద్ధి సంక్షేమాన్ని గమనించి వైసీపీకి అండగా నిలిచి ఆదరించి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు, సర్పంచ్ సుబ్బయ్య, మండల సొసైటీ అధ్యక్షుడు పి.సుబ్బరామయ్య, హ్యూమన్ రైట్స్ డాక్టర్ షేక్ గౌస్ బాషా, సచివాలయం సిబ్బంది, పింఛనుదారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం సీసాలు స్వాధీనం

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఆలకురపాడు గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న పోకూరి వెంకటేశ్వర్లు మంగళవారం ఖాదర్ బాషా అరెస్టు చేశారు. అరెస్టు చేసిన పోకూరు వెంకటేశ్వర్లు వద్ద నుండి 16 మద్యం సీసాలను ఎస్సై ఖాదర్ బాషా స్వాధీనం చేసుకున్నారు.








## చీమకుర్తిలో పారిశుధ్య కార్మికుల అరెస్టు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పారిశుధ్య కార్మికులు సమ్మెను 8వ రోజు కొనసాగిస్తున్నారు. సమ్మె చేస్తున్న పారిశుధ్య కార్మికుల స్థానంలో మున్సిపల్ అధికారులు పోటీ కార్మికులను ప్రవేశపెట్టిందని. ఉన్నతాదికారుల ఆదేశాల మేరకు ఏ విధంగా నైనా పట్టణంలో చెత్తను తొలగించాలని మున్సిపల్ అదికారులు, పాలకవర్గం పోలీసులను ఆశ్రయించటంతో మంగళవారం ఉదయం ఒంగోలు సబ్‌డివిజన్ పరిధిలోని సి.ఐ. ఆధ్వర్యంలో చీమకుర్తి,సంతనూతలపాడు,మద్దిపాడు,నాగులుప్పలపాడు ఎస్.ఐ.,లు, ఎ.యస్.ఐ.లుతో పాటుగా భారీగా పోలీసులు చీమకుర్తి పట్టణానికి చేరుకున్నారు. పారిశుధ్య కార్మికులు సమ్మె చేస్తున్న మున్సిపల్ అధికారులు, పోలీసులు సమ్మె చేస్తున్న పారిశుధ్య కార్మికులతో మాట్లాడుతూ పట్టణంలో చెత్త కుప్పలు పేరుకొనిపోయాయని, వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, వాటిని తొలగించేందుకు పారిశుధ్య కార్మికులు, సిఐటియు నాయకులు సహకరించాలని కోరారు. అయితే దానికి పారిశుధ్య కార్మికులు ప్రభుత్వం మా సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె విరమింపమని నినాదాలు చేయటం జరిగింది. దీంతో పారిశుధ్య కార్మికులకు పోలీసుల మధ్య వాగ్వివాదం జరిగింది. సమ్మె చేస్తున్న పారిశుధ్య కార్మికులను, మద్దతు తెలిపిన సిఐటియు నాయకులను షుమారు 61 మందిని అరెష్టు చేసి వాహనాలల్లో పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సమ్మె చేస్తున్న వారి వివరాలను పోలీసులు సేకరించారు. సమ్మె చేస్తున్న పారిశుధ్య కార్మికులను అరెష్టు చేసి పోలీస్ స్టేషన్‌లో ఉంచారన్న సమాచారంతో అరెష్టు చేసిన వారిని విడుదల చేయాలని కోరుతూ రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తూ పోలీస్ స్టేషన్‌కు చేరిన వారిని పోలీసులు అరెష్టు చేశారు.

**– బైండోవర్, స్వంతపూచికత్తుతో విడుదల....**

చీమకుర్తిలో సమ్మె చేస్తున్న పారిశుధ్య కార్మికులను, సిఐటియు నాయకులను అరెష్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించి ఉదయ 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటలకు ఉంచి, వారి వివరాలు సేకరించి బైండవరు చేసి, వారి స్వంతపూచికత్తుతో పోలీస్ స్టేషన్‌నుంచి పంపించారని సిఐటియు నాయకులు, సమ్మె చేస్తున్న పారిశుధ్య కార్మికులు తెలిపారు..

**– సమ్మె కొనసాగుతుంది.....**

మున్సిపల్ కార్మికులతో ప్రభుత్వం జరిపిన చర్యలు మరోసారి విఫలమయ్యాయి. దీంతో మున్సిపల్ కార్మికులు తమ సమ్మె కొనసాగించాలని నిర్ణయించారని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఇట్టా నాగయ్య, అల్లడి కోటేశ్వరరావు, పాలేటి ఏడుకొండలు, సిఐటియు నాయకులు పూసపాటి వెంకట్రావు తదితరులు తెలిపారు. నేడు జరిగే సమ్మెకు కార్మిక సంఘాలు మద్దతు తెలుపుతున్నట్లు తెలియజేశారు.

## పేదలకు చీరలు పంపిణీ

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు షేక్ మున్నా జన్మదినాన్ని కందుకూరు ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పట్టణ శివారు ప్రాంతంలోని గుడిసెలలో ఉండే పేదవారి మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు.మున్నా మాట్లాడుతూ తన పుట్టినరోజు ఇలా పేదవారి మధ్య వారికి సహాయం అందించేలా చేసు కోవడం తనకి ఎంతో ఆనందాన్ని ఇచ్చింది అని ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్ లో ఫౌండేషన్ నిర్వహించే కార్యక్రమాలకి



తనవంతు సహాయ,సహకారాలు అందిస్తాను అని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి షేక్ రుబి, ఫౌండేషన్ ప్రెసిడెంట్ సాజిద్,సెక్రెటరీ షంషేర్ పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డికు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డికు కందుకూరు మండల నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కరోనా మహమ్మారి విజృంభిస్తున్న



సమయంలో కందుకూరు నియోజకవర్గం లోని ప్రజల్లో నెలకొన్న భయాందోళన తొలగించేందుకు క్వారంటైన్ సెంటర్లు ఏర్పాటు చేసి, మెరుగైన వైద్యం అందించడంతోపాటు మనోధైర్యం నింపారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విక్కిరాలపేట సర్పంచ్ ప్రతినిధి వైసీపీ మండల అధ్యక్షులు గంగవరపు వెంకటరావు, కొండికందుకూరు సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య, కోవూరు సర్పంచ్ ఆవుల మాధవరావు, వలేటివారిపాలెం జడ్పిటిసి ప్రతినిధి ఇంటూరి హరిబాబు, బక్కమంతుల ఓంకారం తదితరులు పాల్గొన్నారు.

### కందుకూరులో నేటినుండి మున్సిపల్ కార్మికుల సమ్మె

కందుకూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న మున్సిపల్ కార్మిక సమ్మెలో భాగంగా ఈనెల మూడవ తేదీ నుండి కందుకూరులోని మున్సిపల్ కార్మికులు తమ సమస్యల పరిష్కారానికి సమ్మెలో



దిగుతున్నట్లు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వై ఆనందమోహన్, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కాకుమాని రవణమ్మలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు పులి నాగేశ్వరరావు, మెండ మహేంద్ర ,జంగాలు మహేష్ మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షపై సమావేశం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లు సమావేశం నిర్వహించారు, జగన్న సురక్ష కార్యక్రమం -2 సంసిద్ధత షెడ్యూల్‌పై చర్చించి సూపర్‌వైజర్లకు సూచనలు అందించారు ఫార్మాసిస్ట్, ఆశస్, 1వ క్యాంప్ మాధవరం ఎంపి యూ పి స్కూల్ లో, 2వ శిబిరం



శివరామపురం ఈ నెల 19న, తాళ్లూరు -2 ఫిబ్రవరి 2న, మల్కాపురం 16న, విట్లపురం మార్చి1, మన్నెపల్లి-22, తురకపాలెం 30న నిర్ణయించటం జరిగింది. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు ధృవీకరించబడ్డాయని జిల్లా లెప్రసీ ప్రోగ్రాం అధికారి డిపీఎం ఓ.సుబ్బారెడ్డి, ఆశా వర్కర్లుకు అవగాహన కల్పించారు. వైద్యాధికారి డాక్టర్ ఎస్కే ఖాదర్ మస్తాన్బీ, డాక్టర్ రాజేష్ యాదవ్,బి.ప్రమీల, పిహెచ్ఎన్ నసీరున్నీసా బేగం, హెచ్‌వి కోటేశ్వరి, హెచ్ఎస్ రవి కుమార్, ఎన్ఎమ్‌లు పాల్గొన్నారు.

## దున్నపోతుకు అంగన్వాడీలు వినతిపత్రం

హనుమంతునిపాడు,మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హనుమంతునిపాడు సెంటర్లో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అంగనవాడి సమ్మెలో భాగంగా మంగళవారం వెలిగండ్ల అంగన్వాడి ప్రాజెక్టు పరిధిలో



మండల కేంద్రంలో 22వ రోజు అంగనవాడి సమస్యల మీద ప్రభుత్వము దిగిరాక డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రం దున్నపోతుకు ఇవ్వటం జరిగినది. ప్రభుత్వం ఇప్పటికైనా దిగివచ్చి అంగనవాడి సమస్యలు పరిష్కరిస్తారని ప్రాజెక్టు యూనియన్ అధ్యక్షురాలు ఎక్కంటి రాధమ్మఅన్నారు. మూడున కలెక్టరేట్ ముట్టడి జయప్రదం చేయాలని కోరుతూ సచివాలయం సిబ్బంది ఆచార్యులకు డిమాండ్‌తో కూడిన వినతపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆది, పద్మావతి, సుధారాణి, దమ్ము పద్మావతి, నారాయణమ్మ, లలితమ్మ, సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి ప్రముఖ విద్యావేత్త మిట్ట సంజీవరెడ్డి

### కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం సమక్షంలో పార్టీ తీర్థం



ఒంగోలు, మేజర్‌న్యూస్: కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ అప్రజాస్వామిక వ్యవస్థ నడుస్తుందని, దానిని అంత మోదించేందుకు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి అధికారంలోకి తీసుకురావడం లక్ష్యంగా పనిచేస్తామని ప్రముఖ విద్యావేత్త మిట్ట సంజీవరెడ్డి అన్నారు. నగరంలోని అంబేద్కర్ భవన్లో జరుగుతున్న క్రైస్తవ దళిత మైనార్టీ సమాలోచన సభలో డిసిసి జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సిరివెళ్ల ప్రసాద్ ఆదర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జెడి శీలం సమక్షంలో మిట్టా సంజీవరెడ్డి వారి అనుచరులు మంగళవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి మాజీ ఎంపీ జెడి శీలం వారికి పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. అనంతరం సంజీవరెడ్డి మీడియాతో మాట్లాడుతూ గతంలో ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షుడిగా పని చేయడం జరిగిందని బూచేపల్లి కుటుంబన్ని రెండు సార్లు గెలిపించడంలో కీలక పాత్ర పోషించడం జరిగిందన్నారు. ఈ రాష్టం బాగుండాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. నా అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. త్వరలో ఎంపీటీసీ, జడ్పీటీసీ సర్పంచ్‌లు పెద్ద సంఖ్యలో చేరుతారన్నారు. దేశంలో రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలు బాగుండాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. కాంగ్రెస్ పార్టీ చేరిన వారిలో షేక్ అబ్దుల్ నజీర్, పి.శ్రీనివాసరెడ్డి, కే.బలరాం, ఎస్. శ్రీనివాసరావు, సాంసంన్, బాబురావు, అంజిరెడ్డి, పివిఆర్ కళ్యాణ్ చక్రవర్తి, తదితరులు పార్టీ చేరారు.

## కె.బిట్రగుంట గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఈవోఆర్డీలపై చర్యలు తీసుకోవాలి

### – జిల్లా కలెక్టర్‌కి కెవీపిఎస్ నేతలు ఫిర్యాదు



ఒంగోలు, మేజర్‌న్యూస్: కె బిట్రగుంట గ్రామ సర్వే నెం. 161 కుమ్మ రికుంట స్థలంలో తాత, ముత్తాతల కాలం నుండి మట్టి తీసుకుంటూ అదే స్థలంలో ఆము (కుండలు కాల్చే బట్టి) ఏర్పాటు చేసుకొని, కుండలు తయారు చేసుకుంటూ జీవనోసాధి పొందుతున్న,కుమ్మరులను ఇబ్బంది పెడుతున్న అదే గ్రామ కార్యదర్శి యుఆర్డీలపై చర్యలు తీసుకోవాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురామ్, జిల్లా ఉపాధ్యక్షులు వి. మోజేష్ ప్రకాశం జిల్లా కలెక్టర్‌కు మంగళవారం అర్జీ ఇచ్చారు. కుండలు, వస్తువులు భద్రపరచుకొనుటకు రూము, కరెంటు అవసరమై. గతంలో పంచాయితీ అనుమతులతో రూము, కరెంటు తెచ్చుకున్నారు. అనివార్య కారణాల వలన వీటిని తొలగించిన విషయం ఈ జిల్లా ప్రజలందరికీ తెలిసిందే. కులవృత్తికి ఆటంకం కలిగిస్తూ, జీవనోపాధిని దెబ్బతిసిన అధికారులపై చర్యలు తీసుకొని, వారికి కరెంటు వెలుతురు ఇప్పించి పురుగుపట్ట నుండి కాపాడి జీవనోపాధి కల్పించాల్సిందిగా కోరారు.

# అభివృద్ధి ధ్యేయం సంక్షేమమే లక్ష్యం: వేగేశన



బాపట్ల రూరల్ మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి తెలుగుదేశం పార్టీని చేరువ చేయడమే లక్ష్యంగా బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్రవర్మ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం మీ మాటే - నా బాట,భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా నేడు బాపట్ల టౌన్ 12వ వార్డు మరియు బాపట్ల మండలం ఈతేరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి వెళ్లి తెలుగుదేశం పార్టీ విధి విధానాలు వివరిస్తూ మహిళలకు చీర, నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి, తన గురించి తెలియజేసే కరపత్రాన్ని అందజేసి ఆశీర్వదించమని కోరారు. అనంతరం భవిష్యత్ కు గ్యారంటీ పత్రాలలో వారి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి భవిష్యత్తు గ్యారెంటీ సంక్షేమ పథకాలు గురుంచి బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ వివరించారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ భవిష్యత్తు గ్యారెంటీ ఇది బాబు ష్యూరిటి అంటూ ప్రతి ఇంటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి తెలియజేస్తూ ఈ 2024 కొత్త సంవత్సరంలో తెలుగుదేశం & జనసేన సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఈ ఆరు పథకాల అమలు చేస్తామని ఆయన అన్నారు.పూర్ టు రీచ్ పథకంతో పేదవారికి స్వయం ఉపాధిని కల్పించి ప్రతి పేదవాడిని ధనికుడిని చేస్తాం, ఉద్యోగం లేని యువతకు ఉద్యోగాలు కల్పించడమే కాకుండా వారికి ఉద్యోగం వచ్చేవరకు నిరుద్యోగ భృతి కింద సాయం చేస్తామన్నారు.త్రాగునీరు లేక చాలామంది అవస్థలు పడుతున్నారు. వారి కష్టాలు తీర్చాలని తెలుగుదేశం పార్టీ సంకల్పించింది, 2024లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే ఇంటింటికి త్రాగునీటి కులాయి ని ఏర్పాటు చేస్తామన్నారు. తెలుగుదేశంపార్టీ ప్రభుత్వం ఎల్లప్పుడూ మహిళలకు పెద్దపీట వేస్తుంది, డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి, వడ్డీ లేని రుణాలు ఇచ్చి మహిళ మనులకు అండగా నిలిచిన ఘనత తెలుగుదేశం పార్టీది.అదేవిధంగా రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహా శక్తి పథకం ద్వారా అందరికీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం. అలాగే ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు, చదువుకునే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పేరుతో 15,000 ఏడాదికి అందజేస్తామన్నారు.ప్రతి ఆడబిడ్డ కి తోడుగా ఉండాలన్న తెలుగుదేశం పార్టీ సంకల్పంతో 18 సంవత్సరలు నిండిన ప్రతి ఆడబిడ్డ కి నెలకు 1500 రూపాయల సాయం చేస్తామన్నారు.తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అభివృద్ధితో కూడిన సంక్షేమన్ని అందిస్తుందని, అందుకే వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కూడా తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి అఖండమైన మెజారిటీతో గెలిపించాలని, అయన ఈ సందర్భంగా అన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ముందుకు వస్తున్నానని ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గాలి కుంటు వ్యాధి టీకాలు అన్ని పశువులకు వేయాలి

### వ్యాక్సిన్ పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పశువులలో వచ్చే గాలి కుంటు వ్యాధి వ్యాప్తి చెందకుండా వేసే టీకాలు క్షేత్ర స్థాయిలో వేయడం జరుగుతుందని, అందరూ తమ తమ పశువులకు ఈ వ్యాక్సిన్ వేయించాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ సూచించారు. కేంద్ర ప్రభుత్వ సహాయంతో వేసే 32వ విడత గాలి కుంటు వ్యాధి టీకా కార్యక్రమాన్ని చిత్తూరు జిల్లాలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నీఛాంబర్‌లో వాక్సిన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతన్నలు మీద ఎక్కువగా ఆధారపడి జీవిస్తున్నారనీ జిల్లాలో మొత్తం ఐదు పాయింట్ మూడు లక్షల పశువులు ఉన్నాయనీ రైతులను ప్రధాన ఆదాయంగా ఉంటుందని అన్నారు. ఎట్టి పరిస్థితులలోనూ పశువులకు ఎటువంటి వ్యాధులు రాకుండా చూసుకోవాలని అదేవిధంగా మార్చి ఏప్రిల్ నెలలో వచ్చి తీవ్రం అయ్యే గాలికుంటు వ్యాధి వల్ల ఎక్కువగా నష్టపోయే ప్రమాదం ఉందని అటువంటి ప్రమాదం రాకుండా చూసేందుకు కేంద్ర ప్రభుత్వం వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందని ఈ ఏడాది కూడా అదే విధంగా రావడం జరిగిందని అన్నారు. జిల్లాకు మొత్తం 4.91లక్షల డోసులు రావడం జరిగిందని అందరూ పాడి రైతులు అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డా బేబి రాణి తదితరులు ఉన్నారు.

## ఉత్సాహంగా న్యూ ఇయర్ వేడుకల్లో వైద్యులు






ఒంగోలు, మేజర్‌న్యూస్: ఇండియన్ మెడికల్ అసోషియేషన్ ఒంగోలు విభాగం వారు ప్రతి సంవత్సరం వలే నూతన సంవత్సర వేడుకలను అధ్యక్ష, కార్యదర్శులు డా. ఝాన్సీ, డా. శ్రావణి, కోశాధికారి డా. శ్రీదేవి ఆధ్వర్యంలో ఏకేవికే కళాశాల ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. డాక్టర్లందరూ కుటుంభ సమేతం హాజరయ్యారు. పిల్లల నృత్యాలతో సంస్కృతి కార్యక్రమాలతో అలరించారు. డాక్టర్ల జంటలు చేసిన ఫ్యాషన్ షో, ఫ్లాష్ మాబ్ విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు డా. రావిపాటి జయశేఖర్, డా. మన్నే వీరయ్య చౌదరి, డా. జాలాది మణిబాబు, సాంస్కృతిక కార్యదర్శులు డా. సోమశేఖర్, డా. సురేంద్రనాద్, ప్రముఖ వైద్యులందరూ పాల్గొని నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.

## ముగిసిన దామచర్ల ఆంజనేయులు సక్కుబాయమ్మ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్

### విజేతలకు దామచర్లకు బహుమతులు ప్రదానం



ఒంగోలు, మేజర్‌న్యూస్: దామచర్ల ఆంజనేయులు సక్కుబాయమ్మ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ రసవత్తరంగా ముగిశాయి. డిసెంబర్ 22వ ప్రారంభించన మోర్నమెంట్ 31వ తేదీతో ముగిసింది. గెలుపొందిన విజేతలకు మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ ఆయన చేతుల మీదగా అందజేశారు. మొదటి బహుమతి 30,000 సుబ్బారావు, రెండో బహుమతి 20,000 రవి, మూడో బహుమతి 10,000 అఖిల్‌లు మండువ లావణ్య, కొల్లా వెంకట్రావు, దామచర్ల చేతుల మీదగా షీల్డ్ అందుకున్నారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా ఎంపికైన బాలాజీకి 3116 రూ షేక్ షబ్బీర్ ఇవ్వడం జరిగింది. ఈ టోర్నమెంట్ ఆర్గనైజర్స్ బచ్చనబోయిన శ్రీనివాసరావు, ఉండవల్లి రాము, బోడిపూడి శివప్రసాద్,పటాన్ జాకీర్ ఖాన్, దుగ్గిపోగు కళ్యాణ్, మరియు విక్రమ్, వేణుగంటి వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈటోర్నమెంట్ స్పాన్సర్స్‌గా కొల్లా వెంకటరావు, గుమ్మల సుబ్బారావు, ఎస్ లక్ష్మీగా ఉన్నారు.



## పార్టీ కోసం కార్యకర్తలా పని చేస్తా

### మీడియాతో మాజీ కేంద్ర మంత్రి జేడీ శీలం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ బలోపేతానికి కార్యకర్తలా పని చేస్తానని మాజీ కేంద్ర మంత్రి జేడీ శీలం అన్నారు. మంగళవారం నగరంలోని అంబేద్కర్ భవన్‌లో దళిత సంఘాల నేతలతో జరిగే సమాలోచన కార్యక్రమానికి విచ్చేసిన ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మళ్లీ ఏపీలో పుంజుకుంటుందని స్పష్టం చేశారు. ప్రాంతీయ పార్టీలకు కాలం చెల్లే రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. బిజేపి, వైసిపీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వలేని బిజేపి ఏపీలో ఎలా రాజకీయంగా తిరుగుతారని ప్రశ్నించారు. ప్రత్యేక హోదా సాధించడంలో వైసిపీ, గతంలో టిడిపి పూర్తిగా విఫలం చెందాయని అన్నారు. మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ఏపీకి ప్రత్యేక హోదా, ఎక్కడికి తరలించకుండా స్టీల్ ఫ్యాంటల్, రాజధాని వంటి అంశాలపై దృష్టి సారిస్తామని అన్నారు. పోలవరం కూడా శరవేగంగా పూర్తి చేస్తామని తెలిపారు. ఆంధ్ర ప్రజలంతా బాగా ఆలోచించండి, కాంగ్రెస్‌ను ఆదరించాలని శీలం విజ్ఞప్తి చేశారు. ఆయనతో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్, జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.